



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన

ఉత్సవ విగ్రహాలే..

- తేలని ఎంఇఒ-2 విధుల నిర్వహణ - రెండు నెలలుగా అందని వేతనాలు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

విద్యాశాఖలోని ప్రధానోపాధ్యాయులను మండల విద్యాశాఖ అధికారులు(ఎంఇఒ)గా పదోన్నతులు కల్పించారు. కానీ ఉత్సవ విగ్రహాలుగా మారిపోయారు. మండల విద్యాశాఖ అధికారి 2గా నామకరణం చేశారు. విధి విధానాలపై విద్యాశాఖ అధికారులు ఎలాంటి జాబ్‌చార్టును, ఆదేశాలను నిర్ణయించలేదు. ఇప్పటివరకు వారికి వేతనాలు కూడా రెండు నెలలుగా అందడం లేదు. ఉమ్మడి కర్నూలు జిల్లాలోని 55 మంది జిల్లా పరిషత్ పాఠశాలలకు చెందిన సీనియర్ ప్రధానోపాధ్యాయులకు మండల విద్యాశాఖ అధికారులుగా పూర్తిస్థాయి అదనపు బాధ్యతలను కల్పిస్తూ ఉత్తర్వులను జారీ చేశారు. వారందరికీ మండల విద్యాశాఖ అధికారి2గా నియమిస్తున్నట్లు ఉత్తర్వుల నియామకాల్లో పేర్కొన్నారు. ప్రస్తుతం అన్ని మండలాల్లో మండల విద్యాశాఖ అధికారి ఉన్నారు. విద్యాశాఖలో అనేక మార్పులను చేపట్టారు. నాడు నేడు పనుల పర్యవేక్షణ ప్రభుత్వ , ప్రైవేట్ పాఠశాలల్లో తనిఖీ, యాప్‌ల పర్యవేక్షణ లాంటి అనేక విధులు నిర్వహిస్తుండడంతో అదనంగా మరో మండల విద్యాశాఖ అధికారి పోస్టును మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసింది. మండల విద్యాశాఖ అధికారి 2 పోస్టును మంజూరు చేస్తూ సీనియర్ ప్రధానోపాధ్యాయులకు పదోన్నతులు కల్పిస్తూ పోస్టింగు ఇవ్వడం మంచిదే. అయితే ఇప్పటివరకు పోస్టింగ్ ఇచ్చినప్పటికీ రెండు నెలలుగా కార్యాలయాల్లో వారికి ఎక్కడ కూర్చోవడానికి కుర్చీ కూడా లేకపోవడంతో ఒకచోట మూలన కూర్చుని విధులను నిర్వహిస్తున్నారు. ప్రతి సోమవారం నిర్వహించే స్పందన కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారితో కలిసి వారు కూడా కార్యక్రమంలో భాగస్వామ్యం అవుతున్నారు. కార్యాలయంలో వారికి సంబంధించిన విధుల నిర్వహణపై విద్యాశాఖ ఉన్నతాధికారులు ఎలాంటి స్పష్టత ఇవ్వలేదు. ఏమైనా సమీక్ష సమావేశాలకు వారు హాజరై వస్తున్నారు. కానీ మండలంలోని విద్యాశాఖలో పనుల పర్యవేక్షణ పై స్పష్టత లేకపోవడంతో అగమ్య గోచరంగా మారింది. ఇప్పటివరకు వారికి వేతనాలు చెల్లించేందుకు సరైన స్పష్టత కూడా లేదు. కార్యాలయాలకు వెళ్ళేందుకు సొంతంగా తమ ఖర్చులను పెట్టుకొని వెళ్తున్నారు. రవాణా ఖర్చులు జీతభత్యాలు చెల్లింపులపై ఎలాంటి స్పష్టత ఇవ్వకుండానే కేవలం మండల విద్యాశాఖ అధికారి 2 పోస్టులు ప్రభుత్వం మంజూరు చేసింది. వేతనాలు చెల్లించకుండా విధులను ఎలా నిర్వహించాలని అనేకమంది ఎంఒలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమకు విధుల నిర్వహణకు సంబంధించిన జాబ్ చార్ట్ కూడా ఇవ్వాలని విద్యాశాఖ ఉన్నతాధికారులను కోరుతున్నారు.

జాబ్ చార్ట్ పై రాష్ట్రస్థాయి అధికారుల కసరత్తు

- డాక్టర్ వెంకట రంగారెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి



మండల విద్యాశాఖ అధికారి 2 విధి నిర్వహణలపై రాష్ట్ర స్థాయి అధికారులు జాబ్ చార్టు ఏర్పాటుకు కసరత్తు చేస్తున్నారు. ప్రస్తుతానికి ఇద్దరు ఎంఇఒలు సమన్వయంతో పనిచేయాలి. విద్యాశాఖకు సంబంధించిన పనులు కలిసికట్టుగా పూర్తి చేయాలి.

ఎంఇఒ 2 విధుల నిర్వహణపై స్పష్టత ఇవ్వాలి

- రవికుమార్, యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షుడు



ప్రతి మండలంలో ఇప్పుడున్న మండల విద్యాశాఖ అధికారితో పాటు అదనంగా మరో మండల విద్యాశాఖ అధికారి 2 పోస్టును విద్యాశాఖ మంజూరు చేసింది. ఈ పోస్ట్ మంజూరు చేసిన సదరు మండల విద్యాశాఖ అధికారి ఎలాంటి విధులను నిర్వహించాలనే జాబ్ చార్ట్ ఇప్పటివరకు ఇవ్వకపోవడం బాధాకరం. అలాగే రెండు నెలలుగా వారికి వేతనాలు చెల్లించడం లేదు. వెంటనే జాబ్ చార్ట్ ఇచ్చి విధి నిర్వహణపై స్పష్టత ఇవ్వాలి.

వాలంటీర్లు లేకుండా ఇంటింటి సర్వే

జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

వాలంటీర్ సహాయం లేకుండా ఇంటింటి సర్వే, ఓటరు జాబితా సవరణ కార్యక్రమం నిర్వహించాలని జిల్లా కలెక్టర్ , జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ జి. సృజన సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు, అదనపు ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు , ఎన్నికల ఉపతహసీల్దార్లతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఇంటింటి సర్వే, ఓటరు జాబితా సవరణ కార్యక్రమం సమగ్రంగా నిర్వహించాలన్నారు. ఎటువంటి లోపాలకు తావివ్వకుండా 2024 తుది ఓటర్ల జాబితాను రూపొందించేందుకు అవసరమైన మేరకు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వారి ఆదేశాల మేరకు స్పెషల్ సమ్మరీ రివిజన్-2024 లో ఎక్కడా కూడా ఎటువంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా బాధ్యతాయుతంగా నిర్వహించాలన్నారు. గ్రామ,వార్డు వాలంటీర్లు ఎన్నికలకు సంబంధించిన ఏవిధమైన పనులలోనూ పాల్గొనకుండా చర్యలు తీసుకోవాలని ఇఆర్ఒ, ఎఇఆర్ఒలను ఆదేశించారు. ఇఆర్ఒ, ఎఇఆర్ఒలు సంబంధిత బూతు స్థాయి అధికారులకు ఇంటింటి సర్వే , స్పెషల్ సమ్మరీ రివిజన్- 2024 కి సంబంధించి శిక్షణ తరగతులు నిర్వహించాలన్నారు. బూత్ స్థాయి అధికారులతో ఇంటింటి ఓటర్ల పరిశీలన చేస్తున్న సమయంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఎటువంటి అపోహలు ఉండకుండా, అన్ని రకాల పార్టీలకు సంబంధించిన వారు బూత్ స్థాయి ఏజెంట్లను నియమించుకోమని సూచిస్తూ, మీ ద్వారా వారికి మీ పర్యటన వివరాలు ముందస్తు సమాచారం వారికి ఇచ్చి వారు కూడా ఇంటింటి ఓటరు సర్వేలో భాగస్వాములు అయ్యేలా చూడాలన్నారు. బూత్ స్థాయి ఏజెంట్ల ఎంపిక చేసి జాబితాను జిల్లా కలెక్టర్ , జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయానికి సమర్పించాలన్నారు. ఇఆర్ఒ, ఎఇఆర్ఒలు వారి సంబంధిత నియోజకవర్గాలలోని పోలింగ్ కేంద్రాలవారి ఓటరు నమోదు , తొలగింపులను జాగ్రత్తగా పరిశీలించిన తరువాతనే ఆమోదించాలన్నారు. సంబంధిత పోలింగ్ కేంద్రాలలో మరణించిన వారి జాబితాను మరణ ధ్రువీకరణ పత్రం లేదా పంచనామ ద్వారా ధ్రువీకరించి, క్షుణ్ణంగా పరిశీలన చేసిన తరువాతనే ఓటరు జాబితా నుంచి తీసివేయాలన్నారు. ఒకే ఇంటిలో ఎక్కువ మొత్తంలో ఓటర్లు ఉంటే ఆ ఇంటిని పరిశీలన చేసి, ఆ ఇంటిలో ఎక్కువ మంది వేరువేరుగా నివాసాలు ఉన్న యెడల ప్రధాన ఎన్నికల అధికారి వారి ఆదేశాల మేరకు వారికి ఒక పద్ధతి ప్రకారం ఇంటి నెంబరు ఇవ్వాలన్నారు. ఒక ఇంటి నెంబర్ లో ఉన్న ఓటర్లను అందరినీ ఒకే పోలింగ్ బూత్‌లో చేర్చాలని , ప్రతి ఓటరు తన ఇంటి నుంచి రెండు కిలోమీటర్ల పరిధిలోనే పోలింగ్ స్టేషన్ చేరుకునే విధంగా ఏర్పాటు చేయాలని పోలింగ్ స్టేషన్లో అవసరమైన సదుపాయాలు కల్పించాలని ఆదేశించినారు. ఇఆర్ఒ, ఎఇఆర్ఒలు , ఎన్నికల తహశీల్దార్లు వారి సంబంధిత నియోజకవర్గంలోని ప్రతికళాశాలలో ఎస్‌వి ఇఇపి కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. ఇప్పటి వరకు నమోదుకాని ప్రతి ఒక్కరిని నమోదు చేసేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లాలో పెరుగుతున్న జనాభా నిష్పత్తి ప్రకారం ఓటర్లు నిష్పత్తి కూడా పెరగవలసిన అవసరం ఉంటుందన్నారు. జిల్లా నుండి వెళ్ళిపోయిన వారి ఓట్లు , మరణించిన వారి ఓట్లు తొలగించాలని వాటికి సంబంధించిన అన్ని వివరాలు సేకరించుకొని ఓటర్ల లిస్టు నుంచి తొలగించాలన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, కర్నూలు మున్సిపల్ కమిషనర్ భార్గవ తేజ, ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్, డిఆర్ఒ నాగేశ్వరరావు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

మోడీని గద్దె దింపాలి

సిఐటియు ఆధ్వర్యంలో మానవహారం

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో దేశంలో నిరంకుశ పాలన కొనసాగిస్తున్న నరేంద్ర మోడీని వచ్చే ఎన్నికల్లో గద్దె దింపాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి.అంజిబాబు పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ ఎదుట క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితోమోడీని గద్దె దింపండి. దేశాన్ని కాపాడండి అనే నినాదంతో సిఐటియు ఆధ్వర్యంలో మానవహారం నిర్వహించారు. ఓల్డ్ సిటీ కార్యదర్శి విజయ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పిఎస్. రాధాకృష్ణ, ఎండి.అంజిబాబు మాట్లాడారు. మోడీ దేశ సంపద అంత కార్పొరేట్ సంస్థలకు అప్పజెప్పుతున్నాడన్నారు. ధనవంతులు మరింత ధనవంతులుగా పేదలు మరింత పేదలుగా అవుతున్నారన్నారు. మోడీ అధికారంలోకి రాకముందు ఆదాని ఆదాయం రూ.700 కోట్లు మాత్రమేనని ప్రస్తుతం రూ.లక్షల కోట్ల ఆదాయాన్ని సమకూర్చుకున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు సహకరిస్తే కార్పొరేట్ సంస్థలు బిజెపి అధికారంలోకి రావడానికి సహకరిస్తున్నాయన్నారు. మన రాష్ట్రంలో సముద్రతీరం 900 కిలోమీటర్లు ఉండగా అధాని 550 కిలోమీటర్లకు పైగా తన గుప్పెట్లో పెట్టుకున్నారన్నారు. నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ రంగ సంస్థలనన్నింటిని కారు చౌకగా అమ్మేస్తున్నాడని విమర్శించారు. పోర్టులు విమానాశ్రయాలు రైల్వేలురోడ్లు ఎవి మిగల్చకుండా అన్ని ప్రైవేట్ సంస్థలకు కారుచౌకగా అమ్ముతున్నాడని పేర్కొన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ సంస్థలకు అమ్మడమే పనిగా కేంద్ర ప్రభుత్వం పని చేస్తుందన్నారు. విశాఖ ఉక్కు పరిశ్రమను అతి చౌకగా విదేశీ సంస్థకు అమ్మడానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు. మోడీ విధానాల వల్ల దేశం దివాళా తీస్తుందని తెలిపారు. అంతేకాకుండా కార్మికులకు నష్టదాయకమైన అనేక విధానాల అనుసరిస్తున్నారని విమర్శించారు. స్వాతంత్రానికి పూర్వం ఉన్న లేబర్ చట్టాలను రద్దు చేస్తూ నాలుగు లేబర్ కోడ్స్‌గా మార్చి కార్మికుల మెడ పైన కత్తిలాగా పెట్టారన్నారు. అందుకనే మోడీని సాగనంపండి దేశాన్ని కాపాడండి అనే నినాదంతో కేంద్ర కార్మిక సంఘాలు క్విట్ ఇండియా ఉద్యమ రోజైన ఆగస్టు 9న మహాపడావో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నా యన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి.రామాంజనేయులు, ఎం గోపాల్, సిఐటియు న్యూ సిటీ కమిటీ కార్యదర్శి సిహెచ్ సాయిబాబా, జిల్లా ఉపాధ్యక్షులు ప్రభాకర్ నగర నాయకులు రాముడు, రాజశేఖర్, సుధాకరప్ప, నరసింహులు, అబ్దుల్ దేశాయ్, బి.రాధాకృష్ణ, మహమూద్ రఫీ, వలి, కృష్ణ సోలోమన్ రాజు, కుమార్ పాల్గొన్నారు.



మానవహారంలో మాట్లాడుతున్న ఎండి.అంజిబాబు

తెలంగాణ తరహాలో విఆర్‌ఎలకు న్యాయం చేయాలి

- కలెక్టరేట్ ను ముట్టడికి గ్రామ సేవకులయత్నం- ఎఒకు వినతిపత్రం అందజేత

- మద్దతు తెలిపిన ఎపి రైతు సంఘం, సిఐటియు



ర్యాలీగా వెళ్తున్న విఆర్‌ఎలు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్ / అగ్రికల్చర్

తెలంగాణ ప్రభుత్వ తరహాలో విఆర్‌ఎలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఎపి రైతుసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్‌రెడ్డి ఎపి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామ రెవెన్యూ సహాయకులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం కలెక్టర్ కార్యాలయ ముట్టడి చేపట్టారు. పెద్ద ఎత్తున గ్రామ రెవెన్యూ సహాయకులు కలెక్టరేటివ్ ముట్టడికి చేపట్టడంతో పోలీసులు వారిని నిలువరించారు. కలెక్టరేట్ గేట్లు ఎక్కి లోపలికి వెళ్ళేందుకు ప్రయత్నించగా వారిని పోలీసులు అడ్డుకున్నారు. కొంతసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొనడంతో అక్కడికి కలెక్టరేట్ పరిపాలన అధికారి వెంకటేశ్వర్లు చేరుకొని యూనియన్ ప్రతినిధుల నుండి వినతిపత్రం స్వీకరించారు. ఈ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్తానని హామీ ఇచ్చారు. గ్రామ సేవకుల సమస్యలు పరిష్కారం కోసం రెండవ రోజు ధర్నా చౌక్ దగ్గర నిరసన కార్యక్రమం కొనసాగింది. విఆర్‌ఎల సంఘం జిల్లా అధ్యక్షుడు అంజయ్య అధ్యక్షతన జరిగినఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ప్రభాకర్ రెడ్డి సిఐటియు సీనియర్ నాయకులు బి.రామాంజనేయులు మాట్లాడారు. గ్రామ సేవకుల న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. పేస్కేలు అమలు చేయాలని వారసత్వ హక్కును కల్పించాలని పరీక్షలతో నిమిత్తం లేకుండా ఇంటర్మీడియట్ విద్యార్హతగా ప్రమోషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం తరహాలో విఆర్‌ఎలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తూ ఉత్తర్వులు ఇవ్వాలన్నారు. వారు చేసే న్యాయమేనా ఆందోళనకు సిఐటియు, రైతు సంఘం ఎల్లప్పుడూ వారి వెంట ఉండి పోరాడుతుందని తెలిపారు. సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు పిఎస్.రాధాకృష్ణ , అంజిబాబు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో అందరి అవసరాలకు ఉపయోగపడే గ్రామ సేవకుల సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని దుయ్యబట్టారు. ప్రభుత్వం జోక్యం చేసుకొని వారి సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సేవకుల సంఘం జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, జిల్లా నాయకులు ప్రహ్లాద మల్లయ్య , అశోకు రాజు, తదితరులు పాల్గొన్నారు.





డిటిసి శ్రీధర్‌కు పుష్పగుచ్ఛాన్ని అందజేస్తున్న

టాక్స్ పెండింగ్ లేకుండా చూడాలి : జెటిసి

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

రవాణా శాఖ పరిధిలో వాహనాల టాక్స్ పెండింగ్ లేకుండా చూసుకోవాలని రీజినల్ జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ (జెటిసి) బసిరెడ్డి తెలిపారని డిటిసి కె. శ్రీధర్ అన్నారు. మంగళవారం ఆయన కర్నూలు జిల్లా డిప్యూటీ ట్రాన్స్‌పోర్టు కమిషనర్ కార్యాలయాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కార్యాలయ డిటిసి కె.శ్రీధర్, ఆర్‌టిఒ రమేష్, ఎఎంవిఐ స్వాతి, తదితరులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. కార్యాలయ సిబ్బందితో ఆయన సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో లైఫ్ టాక్స్ ఇతర టాక్స్‌లు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. త్వరలోనే వాహనాల రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, లైసెన్సులను డిజిటల్ కార్డుల రూపంలో అందుబాటులోకి తేనున్నామని చెప్పారు. అందుకు సంబంధించిన ఏర్పాట్లను సిద్ధం చేస్తున్నామన్నారు.

20 లీటర్ల నాటుసార స్వాధీనం

ప్రజాశక్తి- వెల్దుర్తి

కోడుమూరు స్పెషల్ ఎన్‌ఫోర్సుమెంటు బ్యూరో స్టేషన్ పరిధిలోని వెల్దుర్తి మండలం ఎక్సైజ్ నేరాల నిమిత్తం సెబ్ సబ్ ఇన్‌స్పెక్టర్, కోడుమూరు వారి సిబ్బంది, వెల్దుర్తి ఎస్ఐ , సిబ్బంది తో కలసి గురువారం సంయుక్తంగా దాడులు నిర్వహించారు. రామళ్లకోటలో దాడులు జరుపగా, అందులో కోళ్లంపల్లె తండా కల్లూరు మండలానికి చెందిన హనుమాన్ నాయక్ దగ్గరనుండి 20 లీటర్ల నాటుసారాయి , టివిఎస్ఎల్ మోపెడ్‌ను స్వాధీనం చేసుకున్నారు. నిందితునిపై కేసులను నమోదు చేసి రిమాండ్ నిమిత్తం డోన్ ఎక్సైజ్ మెజిస్ట్రేట్ ఎదుట హాజరు పరిచారు.

నష్టపోయిన మహిళకు న్యాయం జరిగేనా?

ప్రజాశక్తి-సి బెళగల్

పెత్తందార్ల దగ్గర స్థలం కొన్న మహిళకు అన్యాయం జరిగిందని జిల్లా ఎస్‌పికి చేసిన ఫిర్యాదు మేరకు కోడుమూరు సిఐ శ్రీధర్ మంగళవారం తనిఖీ చేసినట్లు ఇలా వచ్చి అలావెళ్లారు. ఊరికి సంబంధించిన అగర్తల స్థలంలో పెత్తందారులు రోడ్డు పక్కన విలువైన భూములు అమ్ముతుండగా గొల్ల లింగమ్మ కొన్నది. అక్కడే గ్రామస్తులు ఓ గుడి నిర్మాణం చేపట్టారు. లింగమ్మకు స్థలం లేదంటూ పెత్తందారుల అండతో కొందరు దౌర్జన్యానికి పాల్పడుతుంటే తరచూ కోర్టులు, జిల్లా కార్యాలయాలు, నాయకులు చుట్టూ తిరుగుతూనే ఉన్నారు. ఇందులో ఇటీవల జిల్లా ఎస్‌పి ఆశ్రయించగా ఆయన ఆదేశాల మేరకు సిఐ తనిఖీకి ఉత్తుత్తి విచారణ చేసినట్లు సమాచారం.

హఫీజ్‌ఖాన్ క్షమాపణ చెప్పాలి : టిజి భరత్

-లేకపోతే క్రిమినల్, పరువునష్టం కేసు వేస్తాం

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్ : ఎగ్జిబిషన్ ద్వారా మున్సిపాలిటీకి వచ్చే ఆదాయం ఇన్ని రోజులూ తమ కర్నూలు ఎగ్జిబిషన్ సొసైటీ జేబులోకి వెళ్లాయన్న ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్ వ్యాఖ్యలను కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి, కర్నూలు ఎగ్జిబిషన్ సొసైటీ అధ్యక్షుడు టిజి భరత్ ఖండించారు. సొసైటీ సభ్యులతో కలిసి కిడ్స్ వరల్డ్‌లో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. కర్నూలు ఎగ్జిబిషన్ సొసైటీని నిజాయితీగా నడుపుతూ కర్నూలు ప్రజలకు వినోదాన్ని అందించే తనపై, తన తండ్రి టిజి.వెంకటేష్ పై అర్థం లేని ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. తమ సొసైటీపై అన్యాయమైన ఆరోపణలు చేస్తున్నారని, ఆయన చేసిన ఆరోపణలపై సిబిఐతో, సీఐడితో లేదా సిట్టింగ్ జడ్జితో ఎలాంటి విచారణకైనా తాము సిద్ధమన్నారు. విచారణకు పిలిపిస్తే తమ దగ్గర ఉన్న రికార్డులన్నీ వారికి అందజేస్తామన్నారు. తమపై చేసిన ఆరోపణలు నిరూపిస్తే రాజకీయాలను వదిలేస్తానని భరత్ అన్నారు. సొసైటీపై అసత్య ఆరోపణలు చేసిన ఆయన 24 గంటల్లో తమకు క్షమాపణలు చెప్పాలని, లేదంటే ఆయనపై క్రిమినల్ పరువునష్టం కేసు వేస్తానన్నారు. సొసైటీలో ఎక్స్ అఫిషియో ఛైర్మన్‌గా జిల్లా కలెక్టర్, ఇసి మెంబర్లుగా జిల్లా ఎస్‌పి, మున్సిపల్ కమిషనర్, డిప్యూటీ కమిషనర్, ఇండస్ట్రీస్ జిఎం , అగ్రికల్చర్ జెడితో పాటు వైసిపికి చెందిన అహ్మద్ ఆలీఖాన్, మార్కెట్ యార్డు ఛైర్మన్ ప్రభాకర్ రెడ్డి, ఇంకా ఎంతో మంది ఉన్నారని తెలిపారు. ఇప్పటి వరకు ఉన్న ఎమ్మెల్యేలు ఎవరూ తమపై ఇలాంటి ఆరోపణ చేయలేదని చెప్పారు. విలేకరుల సమావేశంలో సొసైటీ ట్రెజరర్ స్కంద కుమార్, జాయింట్ సెక్రటరీ ప్రశాంత్ బాబు, ఇసి మెంబర్ నిర్మల్ కుమార్, సభ్యులు ప్రకాశ్ రెడ్డి, పత్తిఓబులయ్య, గోపికృష్ణా రెడ్డి, ముర్తజా పాల్గొన్నారు.

వీధి వ్యాపారులకు బ్యాంకు రుణాలు

మెప్మా ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

కర్నూలు నగరపాలక సంస్థలో మంగళవారం మెప్మా ఆధ్వర్యంలో ప్రధానమంత్రి స్ట్రీట్ వండర్స్ ఆత్మనిర్భర్ కింద వీధి వ్యాపారస్తులను గుర్తించి రుణాలు మంజూరు చేసేందుకు మెప్మా పిడి నాగ శివ లీల ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. బ్యాంకుల ఎల్‌డిఎం రామచంద్రరావు, ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఆత్మ నిర్భర్ నిధి కింద వీధి వ్యాపారస్తులను గుర్తించి, వారికి వివిధ బ్యాంకులలో రుణాలు మంజూరు చేస్తారన్నారు. ఇప్పటివరకు 12,072 మందికి గాను 9, 118 మంది వీధి వ్యాపారులకు రుణాలు మంజూరు చేశామన్నారు. మిగిలిన వారికి బ్యాంకులలో లోన్ ప్రాసెస్ జరుగుతుందని చెప్పారు. వారికి డిజిటల్ ట్రాన్సాక్షన్ చేయాలని, రుణాలు తీసుకొని సక్రమంగా చెల్లించిన వీధి వ్యాపారులకు ప్రభుత్వం నుండి ఏడు శాతం వడ్డీ రాయితీ వస్తుందన్నారు. మొదటి విడత లోన్ తీసుకొని చెల్లించిన వారికి రెండో విడత కింద రూ.20 వేలుఇస్తారని అవి చెల్లించిన వారికి మూడో విడత కింద రూ.50 వేల లోన్‌ఇస్తారన్నారు. అదనపు కమిషనర్ పివి. రామలింగేశ్వర్ మాట్లాడుతూ వీధి వ్యాపారస్తులు తీసుకున్న రుణాలను సక్రమంగా చెల్లిస్తూ ఉన్నట్లయితే, తిరిగి వారికి రుణాలు మంజూరు చేస్తారన్నారు. ఆ రుణాలను సక్రమంగా చెల్లించి తమ వ్యాపారాలను అభివృద్ధి చేసుకొనితమ కుటుంబాలను పోషించుకొని ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. కెనరా బ్యాంక్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కెడిసిసి బ్యాంకులవారికి అభినందన సర్టిఫికెట్లను అందజేశారు. మెప్మా పిడి నాగ శివలీల, టిపిఆర్ఒ వెంకటలక్ష్మి, జీవనోపాదుల స్పెషలిస్ట్ జిలానిబాష, సిఎంఎం మురళి, కమ్యూనిటీ ఆర్గనైజర్లు వివిధ బ్యాంకుల అధికారులు వీధి వ్యాపారస్తులు పాల్గొన్నారు.

ఒట్టిపోయిన చెన్నరాయుని తిప్ప రిజర్వాయర్

-నీటిని మళ్లించడంలో అధికారుల వైఫల్యం

- రిజర్వాయర్‌ను సందర్శించిన గౌరు చరిత

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్



కల్లూరు మండలాన్ని సస్యశ్యామలం చేసేందుకు నిర్మించిన చెన్నరాయుని తిప్ప రిజర్వాయర్ నీళ్ల లేక నేడు ఒట్టిపోయిందని టిడిపి పాణ్యం ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే గౌరుచరిత అన్నారు. సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసం పై యుద్ధభేరి, సెల్ఫి ఛాలెంజ్ కార్యక్రమం లో భాగంగా కల్లూరు మండలం కె. మార్కాపురంలోని చెన్న రాయుని తిప్ప రిజర్వాయర్ ఆమె, నాయకులు కార్యకర్తలతో కలిసి పరిశీలించారు. గౌరు చరిత మాట్లాడుతూ చెన్న రాయుని తిప్ప రిజర్వాయర్ 1992 లో నాటి ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కర్ రెడ్డి ప్రారంభించారన్నారు. రిజర్వాయర్ సామర్థ్యం 0.90 టిఎంసి నీళ్ల నిలువ ఉంటుందని అన్నారు. ఇప్పటికీ సుమారు 30 ఏళ్ల పూర్తి అయినా ఈ రిజర్వాయర్‌కు నీటిని నింపడంలో నిర్లక్ష్యం వహించారన్నారు. ఒక పర్యాయం మాత్రం టిడిపి పాలనలో నీటిని నిల్వ ఉంచారని అన్నారు . తుంగభద్రా నదికి భారీ వరదలు వచ్చి వందలాది టిఎంసిలు నీళ్ల శ్రీశైలంకు తరలిపోతున్నా ఈ రిజర్వాయరుకు ఒక్క టిఎంసి నీటిని మళ్లించలేకపోవడం మన దురదృష్టం అన్నారు. ఈ రిజర్వాయర్ కింద భూగర్భ జలాలు పెరిగి గ్రామాలు మార్కాపురం, పెద్ద కొట్టాల, చిన్న కొట్టాల, బస్తిపాడు, లక్ష్మీపురం, పందిపాడు, సల్కాపురం, నాగలాపురం, బూడిదపాడు, బొల్లవరం పుసులూరు గ్రామాలు నీటి అవసరాలు తీరే అవకాశాలు ఉన్నాయని అన్నారు. మండల అధ్యక్షుడు డి రామాంజనేయులు, మార్కెట్ యార్డ్ మాజీ ఛైర్మన్ పెరుగు పురుషోత్తం రెడ్డి, నంద్యాల పార్లమెంట్ మహిళ అధ్యక్షురాలు కె. పార్వతమ్మ,మహిళ నాయకురాలు రమణమ్మ,మాజీ ఎంపిపి వాకటి మాధవి, మాదేష్, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర్ యాదవ్,నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు బ్రహ్మణ పల్లె నాగిరెడ్డి పాల్గొన్నారు.



డిపో మేనేజర్‌కు వినతిపత్రం ఇస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు అబ్దుల్లా, రంగప్ప

విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

కర్నూలు మండలంలోని కొత్తకోట నుండి సుంకేసుల మీదుగా కర్నూలుకు వచ్చే విద్యార్థులకు విద్యార్థి బస్ లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని మంగళవారం ఆర్‌టిసి డిపో మేనేజర్ ఆఫీసు ముందు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి అనంతరం డిపో అధికారులకు వినతి పత్రం ఇచ్చారు. ఈసందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు రంగప్ప, అబ్దుల్లా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ప్రభుత్వ విద్యను దూరం చేయడాన్ని ఉద్దేశించే సమయానికి బస్సులు నడపడం లేదని తెలిపారు. విద్యార్థులు డిపో మేనేజర్‌ను గతంలోనే అడిగితే మీ ఊరుకు బస్సులు వేయడం కుదరదని అన్నారని, ఎందుకు వేయరని అడిగితే సరైన రోడ్డు వ్యవస్థ లేదని అన్నారన్నారు. అప్పటినుండి నూతనంగా రోడ్డు ఏర్పడినప్పటికీ విద్యార్థి బస్సులు నడపకుండా కాలయాపన చేస్తున్నారని అన్నారు. వందల మంది విద్యార్థినీ, విద్యార్థులు సమయానికి బస్సులు రాకపోవడం వల్ల ఆటో చార్జీలకు డబ్బులు లేక విద్యను మధ్యలోనే వదిలేసే పరిస్థితులు కూడా నెలకొంటున్నాయని అన్నారు. ఇప్పటికైనా డిపో మేనేజర్ తక్షణమే స్పందించి కొత్తకోట, సుంకేసుల, ఆర్.కొంతలపాడు, ఆర్కే దుద్యల, తొలిశాపురం, ఎదురూరు, జి.సింగవరం, నిడ్జూరు, మునగాలపాడు గ్రామాల మీదుగా కర్నూలు వరకు సమయానికి బస్సునడపాలనికోరారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఎస్ఎఫ్ఐ సిటీ అధ్యక్ష కార్యదర్శులు అమర్, సాయి, ఉదయ్, కర్నూలు మండల కార్యదర్శి అంజి, మనోజ్, చిన్న, నరేష్ పాల్గొన్నారు.

రైతులకు మెరుగైన సేవలు అందించాలి

ప్రజాశక్తి-పత్తికొండ



రైతులకు సేంద్రియ ఎరువులనుపై మెరుగైన సేవలు అందించాలని ఎమ్మిగనూరు ఎడిఎ శైలజ కుమారి పేర్కొన్నారు. మంగళవారం పత్తికొండ పట్టణంలో వైఎస్ఆర్ అగ్రిల్యాబ్‌లో వ్యవసాయ అధికారులకు, విస్తరణ అధికారులు రెండవ రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మిగనూరు ఎడిఎ శైలజ కుమారి మాట్లాడుతూ భూసార పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలని రైతులకు అవగాహన చేయించాలి. నాణ్యమైన విత్తనాలను ఎరువులను వాడాలని, వివిధ రకాల నమూనాలకు సకాలంలో పరీక్షించి ఫలితాలను రైతులకు అందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎఒ వెంకట్ రాముడు విస్తరణ అధికారి రియాజ్ బాష తదితరులు పాల్గొన్నారు.

దళితులపై దాడి అమానుషం



మాట్లాడుతున్న రాష్ట్ర ఎస్సి కమిషన్ చైర్మన్ విక్టర్ ప్రసాద్

- రాష్ట్ర ఎస్సి కమిషన్ చైర్మన్ విక్టర్ ప్రసాద్

ప్రజాశక్తి - ఆస్పరి

మండల పరిధిలోని వలగొండ గ్రామంలో నివసించే దళితులపై కురువ కులాస్తులు దాడి చేయడం అమానుషమని రాష్ట్ర ఎస్సి కమిషన్ చైర్మన్ విక్టర్ ప్రసాద్ అన్నారు. మంగళవారం వలగొండ గ్రామంలో పర్యటించి దళితుల ఇండ్లను సందర్శించి, గాయాలపాలైన వారిని పరామర్శించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెల 29న మొహర్రం పండుగలో అలాయి గుంత దగ్గర సావుసోన్ వేస్తున్న దళితులపై కురువ సామాజిక వర్గం వారు దాడి చేయడం దారుణం అన్నారు. గ్రామంలో దళిత కాలానికి వెళ్లి మహిళలు, చిన్నారులపై కర్రలు,రాళ్ళు, మారణా యుదాలతో దాడి చేసి,వాహనాలను ధ్వంసం చేయడం పట్ల మండి పడ్డారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా దళితులపై దాడులు,హత్యలు ఎక్కువగా జరుగుతున్నాయని, మాదిగలపై దాడి చేసి మాదిగలపైనే కేసులు పెట్టడం ఈ దెక్కడి న్యాయమని ప్రశ్నించారు. దళితులపై పెట్టిన కౌంటర్ కేసును ఎత్తివేయాలని డిఎస్పిని డిమాండ్ చేశారు. దళితులకు ఎక్కడ అన్యాయం జరిగితే అక్కడ తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఇకపై దాడులకు పాల్పడితే సహించేది లేదని హెచ్చరించారు. ఎస్సీ,ఎస్టీ బీసీ,మైనార్టీ వర్గాలు కలిసి మెలిసి అన్నదమ్ముల జీవించాలే తప్ప పరస్పర దాడులు చేసుకోకూడదని ఇరు వర్గాలకు సూచించారు. గ్రామంలో పీస్ కమిటీ ఏర్పాటు చేసి ఏదైనా సమస్య వస్తే ఇరువర్గాల పెద్దలు కూర్చోబెట్టి సమస్యను పరిష్కరించేలా చూడాలని డీఎస్పీ శ్రీనివాసరెడ్డికి తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్పిఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్,పత్తికొండ డి.ఎస్.పి శ్రీనివాస్ రెడ్డి, తాసిల్దార్ కుమారస్వామి, ఆలూరు,పత్తికొండ సిఐలు వెంకటేశ్వర్లు,మురళీమోహన్,ఎస్.ఐ వరప్రసాద్ తో పాటు చిప్పగిరి,హోళగుంద ఎస్ఐలు పాల్గొన్నారు.

బిసిలకు ఎస్సి సర్టిఫికెట్ ఇచ్చిన అధికారులపై చర్యలు తీసుకోవాలి

ఆలూరు మండల కేంద్రంలోని 4వ సచివాలయ పరిధిలోని బిసి మహిళకు ఎస్సి సర్టిఫికెట్ ఇచ్చిన రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలని ఎస్సి కమిషన్ చైర్మన్ విక్టర్ ప్రసాద్‌కు సిపిఎం నాయకులు పి. హనుమంతు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా హనుమంతు మాట్లాడుతూ మామూలు మత్తులో రెవెన్యూ అధికారులు ఆలూరు పట్టణంలోని 4వ సచివాలయంలో బిసి సామాజిక వర్గానికి చెందిన కురుబ నాగరత్నమ్మకు ఎస్సి సామాజికవర్గంలో మాదిగ నాగరత్నమ్మగా కుల ధ్రువీకరణ పత్రం తో పాటు,రేషన్ కార్డు మరియు ఇతర పథకాలలో ఎస్ సి సామాజిక వర్గం పేరుతో ఉందన్నారు. ఈ విషయం పై ఉన్నతాధికారుల దష్టికి తీసుకెళ్లిన నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు.ఎస్ సి సామాజిక వర్గానికి చెందిన ప్రజానీకానికి న్యాయం చేయాలని,ఎస్ సి కులదవీకరణ మంజూరు చేసిన సంబంధిత అధికారులపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని కోరడం జరిగిందన్నా రు. చైర్మన్ మాట్లాడుతూ విచారణ చేపట్టి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకునే విధంగా చూస్తానని తెలిపారు.



ఎస్సి కమిషన్ చైర్మన్‌కు వినతి పత్రం అందజేస్తున్న సిపిఎం మండల కార్యదర్శి హనుమంతు

రాజగోపురం నిర్మాణం వేగవంతం

ప్రజాశక్తి - కౌతాళం


జిల్లాలో ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రంలో శ్రీనరసింహ ఉరుకుంద ఈరన్న స్వామి రాజగోపురం నిర్మాణం పనులు వేగవంతంగా జరుగుతు న్నాయి. 9 కోట్ల రూపాయలతో నాలుగు రాజగోపురం నిర్మాణం పనులు చేపడుతున్నారు. ఇప్పటికే మహా ప్రకారం పనులు పూర్తి కావడం జరిగింది. దేవాలయ సహాయ కమిషనర్ వాణి భక్తుల సౌకర్యం కోసం రెండు కోట్ల రూపాయలతో ఆధనూతన అన్నదాన సత్రము, మరో 100 అదనపు గదులు నిర్మాణం, తూర్పు రాజగోపురం ముందు ముఖ మండపం, నూతన షెడ్లు, దేవాలయంలో కోటి 28 లక్షలతో బండ పరుపు నిర్మాణ పనులు, తుంగభద్ర కాలువలో ఒక కిలోమీటర్ వరకు స్నానపు ఘాట్లు, శాశ్వత మరుగుదొడ్ల కోసం ప్రతిపాదనలు పంపడం జరిగింది.



వేగవంతంగా జరుగుతున్న రాజగోపురం నిర్మాణ పనులు

కార్తీకమాసానికి పూర్తిచేస్తాం

- సహాయ కమిషనర్ వాణి



మంత్రాలయం ఎమ్మెల్యే వై బాల నాగిరెడ్డి, ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ నాగరాజు గౌడ్, పాలకమండలి సభ్యుల సహకారంతో రాజగోపురం నిర్మాణ పనులను వేగవంతంగా చేసే పూర్తి చేస్తామన్నారు. స్వామివారి కార్తీకమాస ఉత్సవాలకు దేవదాయ శాఖ అధికారులతో, ప్రజాప్రతినిధులతో ప్రారంభోత్సవ కార్యక్రమం చేస్తాం.

మైనార్టీల సంక్షేమాన్ని గాలికొదిలేశారు : టిడిపి

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

వైసిపి ప్రభుత్వం మైనార్టీల సంక్షేమాన్ని గాలికి వదిలేసిందని టీడీపీ నియోజకవర్గ మైనారిటీ సెల్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఉసేన్ సాబ్ , తురెగల్ నజీర్ అన్నారు. మంగళవారం టిడిపి కార్యాలయంలో టిడిపి మైనారిటీ నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు మైనారిటీలకు సిఎం జగన్ ఇచ్చిన హామీ ఒక్కటి అయినా అమలు చేశారా అని ప్రశ్నించారు. టిడిపి హయాంలో మైనారిటీల సంక్షేమానికి అనేక పథకాలు ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. గోనెగండ్ల మండలంలోని ఎర్రబాడు గ్రామానికి చెందిన మైనారిటి ఆడబిడ్డ హాజిరాను అత్యంత విపాశవికంగా అత్యాచారం చేసి హత్య చేసి ఈనెల 17వ తేదికి 3 సంవత్సరాలు దాటుతున్న ఆ కేసులో ఎటువంటి పురోగతి లేదని పేర్కొన్నారు. మైనారిటీలపై వైసిపి నాయకులు కపట ప్రేమ చూపిస్తూ వాడుకుంటున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు బివి జయనాగేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో జరుగు మహాశక్తి కార్యక్రమానికి ఎమ్మిగనూరు పట్టణంలోని అన్ని వార్డులలో గల ముస్లిం మైనారిటీ మహిళలతో పాటు ప్రజలందరూ పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మైనారిటీ సెల్ ఉపాధ్యక్షులు హాజీ బడేసా, సలాం, దాదా, షాబీర్ , సలీం, బందెనవాజ్, ఖాజాబీ, మున్నా, మోసిన్, సుభాన్, మాబు, రంజాన్, నాగూర్ బాషా, గుడుసాబ్, అమీనా, రేష్మా తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న నియోజకవర్గ టిడిపి మైనారిటీ అధ్యక్షులు ఉసేన్ సాబ్



టూ టౌన్ పోలీస్ స్టేషన్లో సిఐటియు నాయకులు

సిఐటియు నాయకుల ముందస్తు అరెస్టు

ప్రజాశక్తి - ఆదోని

ఆదోని పట్టణంలోని సిఐటియు నాయకులను మంగళవారం సాయంత్రం పోలీసులు ముందస్తుగా టూ టౌన్ పోలీస్ స్టేషన్ తరలించి అదుపులో ఉంచుకు న్నారు. విద్యుత్ ఉద్యోగులు,కార్మికుల సమస్యలపై చలో విజయ వాడ సందర్భంగా సిఐటియు నాయకులు తరలి వెళతా రేమోనని సీఐ పార్థసారథి ఆధ్వర్యంలో సిఐటి యు నాయ కులు లక్ష్మణ్, తిప్పన, కృష్ణమూర్తి, వీరేష్, హనుమంతు, ఇతరులను నిర్బంధించారు. పూచికతతో పోలీసులు విడుదల చేశారని నాయకులు తెలిపారు.

బడిఈడు పిల్లలను బడిలో చేర్పించాలి

ప్రజాశక్తి - పెద్దకడబూరు

బడిఈడు పిల్లలకు బడిలో చేర్పించాలి అని ఎంపీడీవో శ్రీనివాసరావు గ్రామ వాలంటీర్లను ఆదేశిం చారు. మంగళవారం పెద్దకడబూరు కల్లుకు ంట గ్రామా లలో సచివాలయంలో వాలంటీర్లతో సమావేశం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఎన్నికల కోడ్ అమలులో ఉందని సక్రంగా విధులు నిర్వహిం చాలని ఎస్ఐ మహేష్ కుమార్ హెచ్చరించారు.

కొడి పీర్ల సందర్భంగా వేషధారణ

ప్రజాశక్తి- పెద్దకడబూరు

మండల పరిధిలోని కల్లుకుంట గ్రామంలో కొడి పీర్ల పండుగ సందర్భంగా గ్రామంలోని యువకులు మంగళవారం దొంగ వేషధారణలతో అలరించారు. దొంగేశాలు ఆనవాయితీగా వస్తోంది.



జగనన్న ఇళ్లను పరిశీలించిన హౌసింగ్ పిడి

ప్రజాశక్తి- దేవనకొండ

మండలం పరిధిలోని తెర్నేకల్ గ్రామంలోని వైస్సార్ జగనన్న కాలనీని జిల్లా హౌసింగ్ పిడి వెంకటరమణ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన లబ్ధిదారులతో మాట్లాడుతూ ఈనెల 20వ తేదీన హౌసింగ్ కాలనీ ప్రారంభోం చాటానికి ఎంపికైనందున ఇంటి పనులు త్వరతి గతంగా పూర్తి చేసుకోవాలని సూచించారు. పొదు పు లక్ష్మి గ్రూపు ద్వారా రూ. 35 వేలు అదనంగా బ్యాంకు రుణం ఇప్పిస్తామన్నారు. పనులు అన్నీ పూర్తి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మొగతాల్ అరుణ్ కుమార్, హౌసింగ్, ఈఈ ప్రభాకర్,ఏఈలు ఆది నారాయణ, అనిరుధ్, పంచాయతీ కార్యదర్శులు తలారి రాముడు, సునీత,వర్క్ ఇన్స్పెక్టర్స్ నాగరాజు, గౌడు, ఇంజినీరు అసిస్టెంట్లు గోపాల్, మల్లిక వెలుగు ఏపియం రమేష్, సిసి నరసన్న లు పాల్గొన్నారు.



లబ్ధిదారులతో మాట్లాడుతున్న హౌసింగ్ పిడి

టౌన్ బ్యాంక్ అభివృద్ధిపై సమీక్ష

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

టౌన్ బ్యాంక్ అభివృద్ధిపై బ్యాంక్ చైర్మన్ యూకే రాజశేఖర్ సమీక్ష సమావేశం నిర్వహిం చారు. మంగళవారం పట్టణంలోని టౌన్ బ్యాంక్ కా ర్యాలయంలో చైర్మన్ యూకె. రాజశేఖర్ అభివృద్ధిపై డైరెక్టర్లతో సమా వేశం నిర్వహించారు. ఈకార్య క్రమంలో టౌన్ బ్యాంక్ సీఇఓ గంగాధర్, డైరెక్టర్స్, సయిాద్ చాంద్, మహానందయ్య శెట్టి, రజాక్ పల్లవి రాజా శేఖర్ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.



సమీక్ష సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

'గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకుందాం'

ప్రజాశక్తి - నందవరం

గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకుందామని, అందుకు ప్రజల సహకారం అవసరమని ఇఒపిఆర్డి ఈశ్వరయ్య స్వామి, సర్పంచి అక్క మహదేవి, బండే గురు స్వామిలు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని పూలచింత గ్రామంలో స్వచ్ఛ సర్వెక్షన్ గ్రామీణ సెంట్రల్ టీం గ్రామాలల్లో పరిశు భ్రతపై విధులలో తిరుగుతూ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలం మొదలవుతున్నందున ప్రజలు అప్రమతంగా ఉండాలన్నారు. తమ పరిసరాలను పరుశుభ్రంగా ఉంచుకోవాలని, అందుకు ప్రజలు వ్యర్థ పదార్థాలను బయట పడవేయకుండా తడి, పొడి చెత్తను వేరీగా చేసి ఉంచుకోవాలన్నారు. గ్రామంలో ఇళ్ళవద్దకే గ్రీన్ అంబాజీటర్లు వచ్చినపుడు చెత్తను సేకరిస్తారన్నారు. ప్రజలకు ఘన, మల వ్యర్థల నిర్వహణ, మురుగునిటీ నిర్వహణ, పారుశుద్యం నిర్వహణపై అవగాహనా కల్పించారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.



పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

సప్త రాత్రోత్సవాలను విజయవంతం చేయాలి

ప్రజాశక్తి - మంత్రాలయం

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో జరుగనున్న రాఘవేంద్రస్వామి సప్త రాత్రోత్సవాలను విజయవంతం చేయాలని శ్రీ మఠం మేనేజర్ యస్కే శ్రీనివాసరావు అధికారులను కోరారు. మంగళవారం స్థానిక శ్రీ మఠంలో ప్రభుత్వ వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీఠాధిపతులు శ్రీ సుభుదేంద్రతీర్థుల ఆధ్వర్యంలో ఈనెల 29 వ తేదీనుండి సెప్టెంబర్ 4వ తేదీ వరకు జరిగే 352వ రాఘవేంద్రస్వామి సప్త రాత్రోత్సవాలను జయప్రదం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. పోలీస్, రెవెన్యూ, విద్యుత్ గ్రామ పంచాయతీ, ఆర్ అండ్ బీ, రవాణా, అగ్నిమాపక, వైద్య ఆరోగ్య శాఖల అధికారులతో మండల అభివృద్ధి అధికారలకు వారి పరిధిలో గల బాధ్యతలను పరస్పర సహకారంతో భక్తులకు సేవలు అందించాలని సూచించారు. ఈ సమావేశంలో మేనేజర్ వెంకటేష్, జ్యోషి, ఆధ్యాత్మిక అభివృద్ధి అధికారి శ్రీపతిఆచార్, ఇఇ సురేష్, కోనాపూర్ ఎస్ఐ, వేణు, గోపాల్, రాజు, డిప్యూటీ తహసీల్దార్ రాఘవేంద్ర, ఇఓ నాగరాజు ఎంపిహెచ్ఓ వెంకటేశ్వర్లు, విద్యుత్ శాఖ ఏఈ గోవిందు ఆర్ అండ్ బి ఏఇఇ సాయి, సురేష్, తదిరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీ మఠం మేనేజర్ యస్కే.శ్రీనివాసరావు

అండర్ 16 - జిల్లా క్రికెట్ జట్టుకు ఆదోని కుర్రాడు

ప్రజాశక్తి - ఆదోని

క్రీడాకారులను ప్రోత్సహించే విధంగా తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఆదోని నియోజకవర్గం క్రికెటర్ అసోసియేషన్ అధ్యక్షుడు విట్టా రమేష్, ఉపాధ్యక్షుడు ముజిబ్ హమ్మద్ తెలిపారు. అండర్ 16 జిల్లా క్రికెట్ జట్టుకు ఆదోని పట్టణానికి చెందిన అక్షయ్ కుమార్ ఎంపిక కావడంతో మంగళవారం బీమాస్ హాల్లో జట్టుకు ఎంపికైన అక్షయ్ కుమార్‌ను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా క్రికెట్ బాలురు బాలికల జట్టుకు ఆదోని నుంచి అండర్ -19, అండర్-16లో కొంతమంది ఎంపీక కావడం అభినందనీయమన్నారు. ఈనెల 10 నుంచి 23 వరకు నెల్లూరు జిల్లా వెంకటగిరిలో జరిగే టెస్ట్ మ్యాచ్ కు అక్షయ్ కుమార్ జిల్లా జట్టు తరపున ప్రాతినిధ్యం వహిస్తారన్నారు. ఆదోనిలో క్రీడాకారుల ఆటలాడే ందుకు వారి సౌకర్యార్థం ప్రభుత్వం స్టేడియం ఏర్పాటు చేయాలన్నారు. త్వరలోనే సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ కంబిరెడ్డి, కోచ్ బాలాజీ పాల్గొన్నారు.



క్రీడాకారుడు అక్షయ్ కుమార్‌ను అభినందించిన విట్ట రమేష్

స్థానిక సంస్థల ఖాళీ స్థానాలకు 10 వరకు నామినేషన్లు

ప్రజాశక్తి - చిప్పగిరి

మండలంలోని ఖాళీ స్థానాలకు మంగళవారం నుండే నామినేషన్ల స్వీకరణ ప్రారంభం అయ్యిందని, 10వ తేదీ వరకు నామినేషన్లు వేయవచ్చునని ఎంపీడీవో సివి కొండయ్య తెలిపారు. మంగళవారం స్థానిక మండల కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని ఏరూరు గ్రామపంచాయతీలోని ఐదవ వార్డ్ మెంబర్ స్థానం ఖాళీగా ఉందని, ఆ స్థానానికి బీసీ మహిళ కేటగిరిలో అభ్యర్థుల నామినేషన్ దాఖలు చేయవచ్చన్నారు. కుందన గుర్తి గ్రామపంచాయతీలో ఏడవ వార్డు మెంబర్ స్థానానికి బీసీ జనరల్ క్యాటగిరి కింద నామినేషన్లు వెయ్యవచ్చన్నారు. ఏరూరు ఎన్నికల ఆర్వోగా వ్యవసాయ శాఖ అధికారి జయలక్ష్మి, కుందన గుర్తి ఎన్నికల ఆర్వోగా ఎంఈఓ బాల నాయుడులను నియమించినట్లు వెల్లడించారు. **పెద్దకడుబూరు :** మండలంలోని కల్లుకుంటలో 11వ వార్డు, గంగులపాడులో 5వ వార్డు సభ్యులు ఎన్నికకు నోటిఫికేషన్ విడుదల చేసినట్లు ఎంపీడీవో శ్రీనివాసరావు తెలిపారు.



ఎమ్మిగనూరులో కవాతు నిర్వహిస్తున్న దృశ్యం

సోదర భావంతో మెలగాలి : డిఎస్‌పి

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

ప్రజలు సోదర భావంతో వెలగాలని ఎమ్మిగనూరు డిఎస్పి సీతా రామయ్య పేర్కొన్నారు. మంగళవారం ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని హైదరాబాద్‌కు చెందిన 99 బెటా లియన్ స్పెషల్ ఫోర్ ఆధ్వర్యంలో కమాండర్ టిపి బాబేల్ నేతృత్వంలో పట్టణ పురవీధుల గుండా కవాతు నిర్వహించారు. పట్టణ పోలీస్ స్టేషన్లో ప్రారంభమైన కవాతు.. సోమప్ప సర్కిల్, అంబేద్కర్ సర్కిల్, గాంధీ సర్కిల్‌ల మీదుగా పోలీస్ స్టేషన్ వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ ప్రజలు ప్రశాంతంగా ఉండాలని, వదంతులు నమ్మరాదని, మత సమరసానికి అన్ని వర్గాలు కట్టుబడి ఉండాలని సూచించారు. **మంత్రాలయం:** డిఎస్పీ సీతారామయ్య ఆధ్వర్యంలో మాధవరం ఎస్ఐ కిరణ్ బాబుతో కలిసి రాపిడ్ యాక్షన్ ఫోర్స్ బలగాలతో కవాతు నిర్వహించారు. సిఐ శ్రీనివాసులు మాట్లాడుతూ మండల పరిధిలోని రచ్చుమర్రి, మాధవరం, మంత్రాలయం గ్రామాల్లో 60 మంది పోలీసు సిబ్బందితో కవాతు నిర్వహించామని, ప్రశాంతతకు భంగం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



టిడిపి మాటలకు మోసపోవద్దు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - ఆదోని

కల్లిబొల్లి మాటలతో గారడి చేసి మరోసారి మోసం చేసేందుకు టిడిపి నాయకులు వస్తున్నారని వారు మాటలో నమ్మవద్దని ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి అన్నారు. రాష్ట్ర అభివృద్ధికి , ప్రజా సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని ఎప్పటికీ మర్చిపోవద్దని పేర్కొన్నారు. మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వం అనే కార్యక్రమం 40 వార్డులో ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి ప్రతి గడపకు తిరుగుతూ వార్డులో సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రజలకు మాట ఇచ్చిన ప్రకారం ప్రతి నిరుపేద లక్షాధికారి కావాలని ఉద్దేశంతో నవరత్నాలు ద్వారా ప్రతి పేదవాన్ని ఆర్థికంగా ఎదగాలని నవరత్నాలతో పాటు అమ్మ ఒడి, ఆసరా , చేయూత ,విద్య దీవెన ,వసతి దీవెన పథకాలు అందించారన్నారు. విద్యాభివృద్ధి కోసం విద్యార్థులకు నాడు నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేశారన్నారు. గతంలో జన్మభూమి కమిటీల ద్వారా ప్రజలను వంచించి ప్రజల జీవితాలతో చెలగాటం ఆడారని ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి అన్నారు. ప్రజలకు మంచి చేయాలంటే ప్రతిపక్ష రాక్షసులతో యుద్ధం చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని ప్రజల ఆశీర్వాదం ఇస్తే 2024లో జగన్మోహన్ రెడ్డి మరల ముఖ్యమంత్రి అవటం ఖాయమన్నారు. 2024లో వైసిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే రెట్టింపు పథకాలతో ప్రజలకు అందేయడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్, మున్సిపల్ చైర్ పర్సన్ బోయ శాంత, మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ అనుపమ, స్టేట్ డైరెక్టర్ లు మంజుల, రేణుక, వైసీపీ పట్టణ అధ్యక్షుడు దేవా, వార్డ్ ఇంచార్జ్ దుర్గప్ప కౌన్సిలర్ హిందూ మున్సిపల్ వైస్ చైర్మన్ నర్సింలు, మార్కెట్ వైస్ చైర్మన్ కామాక్షి తిమ్మప్ప, కౌన్సిలర్ లు ఫయాజ్, సురేష్, భాస్కర్, రాజేశ్వర్ రెడ్డి, బాలాజీ, రామలింగేశ్వర ఇక్బాల్ మహిళా నాయకురాలు శ్రీలక్ష్మి జులేఖ శోభలత శ్రీదేవి వన్నూరమ్మ ,చిన్న ఈరన్న, రహీం, తాయన్న, రఘు, బ్రహ్మా వెంకటేష్ ,అయ్యప్ప, లక్ష్మీనారాయణ ,విజయ్, ఆబు, మమ్మత్తు స్వామి, చిన్న వీరప్ప ఉన్నారు.



కరపత్రాలను ఇస్తున్న ఎమ్మెల్యే, చైర్పర్సన్



మాట్లాడుతున్న ట్రస్టు బోర్డు మాజీ చైర్మన్ చెన్న బసప్ప

భక్తులకు మెరుగైన సేవలు అందించాలి

ప్రజాశక్తి - కౌతాళం

శ్రీ నరసింహ ఉరుకుందరయ్య స్వామి శ్రావణమాస ఉత్సవాలలో భక్తులకు మెరుగైన సేవలు అందించాలని ట్రస్ట్ బోర్డ్ మాజీ చైర్మన్ చెన్న బసప్ప పేర్కొన్నారు. మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్లు, భక్తులకు క్యూలైన్లు, పెండాల్పు, స్థానపు ఘాట్ ల వద్ద స్త్రీలకు సౌకర్యాలు, ట్రాఫిక్ సమస్య పరిష్కారం కోసం పనులు చేపట్టా లన్నారు. అధికారులు నిర్లక్ష్యం వీడి వెంటనే పనులు ప్రారంభించి శ్రావణమాసం ఉత్సవాలకు పుణ్యక్షేత్రాన్ని ముస్తాబు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి, రాజబాబు, మంజు తదితరులు పాల్గొన్నారు.

పోషకాహార కిట్ల పంపిణీ

ప్రజాశక్తి - చిప్పగిరి

మండల పరిధిలోని డేగులపాడు గ్రామంలో సర్పంచ్ నీలకంఠ, అంగన్వాడి టీచర్ భారతి ఆధ్వర్యంలో వైయస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ నీలకంఠ మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు శిశువులు ఆరోగ్యంగా ఉండాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం బలవర్ధకమైన పౌష్టికాహారమును అందిస్తుందని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పోషకాహారంతో రక్తహీనతకు గురి కాకుండా కాపాడుకోవచ్చు అన్నారు. అలాగే తల్లి పాల వారోత్సవాలు సందర్భంగా ప్రతి స్త్రీ ప్రసవం అనంతరం పాలు ఇచ్చే విధంగా అవగాహన కల్పించాలని సిబ్బందిని కోరారు. మహిళా పోలీసు శాంతి గర్భిణీలు, బాలింతలు, ఆయా పాల్గొన్నారు.



పోషకాహారం కిట్ల పంపిణీ చేస్తున్న సర్పంచ్ నీలకంఠ

రోడ్లకు మరమ్మతు పనులు

: ట్రస్ట్ బోర్డు చైర్మన్ నాగరాజు గౌడ్

ప్రజాశక్తి - కౌతాళం

శ్రీ నరసింహ ఉరుకుంద ఈరన్న స్వామి దేవాలయానికి వచ్చే రహదారులను మరమ్మతులు చేపడుతున్నట్లు ఉరుకుంద ట్రస్టు బోర్డు చైర్మన్ నాగరాజు గౌడ్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ మంత్రాలయం ఎమ్మెల్యే వై బాల నాగి రెడ్డి, జిల్లా కలెక్టర్ సృజన, ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ దృష్టికి తీసుకెళ్లడంతో మరమ్మతు పనులకు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఎరిగేరి గ్రామం నుండి ఉరుకుంద వరకు రోడ్డు అధ్వానంగా ఉండడంతో భక్తులు ఇబ్బందులు పడుతున్నారని ఉద్దేశంతో ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఇందులో భాగంగానే బుధవారం రోడ్డు పనులు ప్రారంభిస్తామన్నారు. పుణ్యక్షేత్రానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూస్తామన్నారు.

రుణాలను సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి - ఆదోని

పిఎం స్వానిధి కింద ప్రభుత్వం బ్యాంకుల ద్వారా ఇస్తున్న రుణాలను చిరు వ్యాపారులు సద్వినియోగం చేసుకోవాలని ఆదోని మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి, లీడ్ బ్యాంకు మేనేజర్ వీర రామాంజనేయులు తెలిపారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలోని సమావేశ భవన ంలో ఆల్ బ్యాంక్ మేనేజర్లతో సమావేశం నిర్వహించారు. అంతకుముందు మెప్మా కార్యాలయంలో ఆర్పి లకు పొదుపు గ్రూపు లీడర్లకు పిఎం స్వా నిధి రుణాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా లీడ్ బ్యాంక్ మేనేజర్ వీర రామాంజనేయులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మెప్మా ఉద్యోగులు శమీనా బేగం, వీరారెడ్డి ,నారాయణమ్మ అరుణ, కృష్ణవేణి, ఇధృష్ ఆర్పీలు పొదుపు మహిళలు ఉన్నారు.



సన్మానం చేస్తున్న దృశ్యం



ధర్నా నిర్వహిస్తున్న దృశ్యం

ప్రాజెక్టుల నిర్మాణంలో మడమ తిప్పిన సిఎం : సిపిఐ

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

ప్రాజెక్టుల నిర్మాణంలో సిఎం జగన్ మడమతిప్పారని సిపిఐ నాయకులు అన్నారు. దశాబ్దాకారంగా పెండింగ్‌లో ఉన్న రాజోలి బండ డైవర్షన్ స్కీమ్ కుడి కాలువ నిర్మాణాన్ని పూర్తిచేసి 40,000 ఎకరాలకు సాగునీరు అందించి మంత్రాలయం, ఎమ్మిగనూరు నియోజకవర్గాలలో వలసలు నివారించాలని కోరుతూ ఎమ్మిగనూర్ సిపిఐ ఆధ్వర్యంలో మంగళవారం రోజున తాహశీల్దార్ కార్యాలయం ముందు సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి సమీవుల్లా అధ్యక్షతన ధర్నా చేపట్టారు. ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పంపన గౌడ్, సిపిఐ పట్టణ కార్యదర్శి రంగన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశ ప్రభుత్వంలో ఆర్డీఎస్ కుడి కాలువ నిర్మాణానికి రూ. 1985.42 కోట్లతో అంచన వ్యయంతో నాగార్జున కన్స్ట్రక్షన్స్ అప్పగించడం జరిగిందని, రూ.13 కోట్ల విలువైన పనులు చేయడం జరిగిందని, ఆ పనులకు వైసీపీ ప్రభుత్వం నిధులు చెల్లించకపోవడంతో పనులు అర్ధాంతరంగా ఆగిపోయాయని ఆరోపించారు. ఈ ప్రాజెక్టు నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం మెరుగైన నష్టపరియాలు ఇవ్వాల్సిన అవసరం ఉందని, భూసేకరణ ప్రాజెక్టు నిర్మాణం కొరకు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ ఒక్క పైసా నిధులు విడుదల చేయకపోవడం దారుణమని ఈ సందర్భంగా వారు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రికు సాగునీరు ప్రాజెక్టుల పైన ఏ మాత్రం చిత్తశుద్ధి లేదని అన్నారు. మంత్రాలయం నుండి కర్నూల్ వరకు రైల్వే లైన్ ఏర్పాటుకు గతంలో సర్వేలు పూర్తి చేసినప్పటికీ ఎంపి పట్టించుకోకపోవడంతో రైల్వే లైన్ కలగానే మిగిలిపోయిందని ఆరోపించారు. ఎమ్మిగనూరు నియోజకవర్గంలో టెక్స్‌టైల్స్ పార్కులు ఏర్పాటు, తదితర అంశాలపై దశలవారీగా సిపిఐ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం డిప్యూటీ తాహశీల్దార్ సరళకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి బిటి చిన్నాన్న, రైతు సంఘం తాలూకా అధ్యక్షుడు కేసి జబ్బర్, ఏఐటీయూసీ తాలూకా అధ్యక్షుడు వీరేష్,ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి విజయేంద్ర, పార్టీ ప్రజాసంఘాల నాయకులు దాదావలి, రంగస్వామి, మల్లికార్జున గౌడ్, కాజా, నరసింహులు,రవి, ఎల్లప్ప,రహిమాన్, రోషన్,ప్రసన్న కుమార్, వీరేష్,శంకర్,వీరేంద్ర, మాలిక్,సోమేష్,అబ్దుల్ ఖాదర్,దస్తగిరి,రోషన్ మునుస్వామి,ఎల్లప్ప సమీర్,వీరాంజనేయులు రమేష్,ఉరుకుంద, నాయుడు,తదితరులు పాల్గొన్నారు.





నంద్యాలలో ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

అభివృద్ధికి ఆమడదూరం

- శిథిలావస్థలో పక్కా గృహాలు - గుడారాలు, రోడ్లపైనే జీవనం
- తరాలు మారినా మారని చెంచుల స్థితిగతులు
- నేడు ఆదివాసుల దినోత్సవం సరే.. అభివృద్ధి ఎక్కడ..?



రోడ్డుపైనే ఉంటున్న చెంచు గిరిజనులు



శిథిలావస్థకు చేరిన గృహం

ప్రజాశక్తి - కొత్తపల్లి

దశాబ్దాలుగా చెంచుల బతుకులు మారడం లేదు. ప్రభుత్వాలు మారినా వారి స్థితిగతులు మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉన్నాయి. పాలకులు, అధికారులు ఎవరూ పట్టించుకోకపోవడంతో చెంచులు అభివృద్ధికి ఆమడదూరంలో జీవిస్తున్నారు. దట్టమైన నల్లమల్ల అడవుల్లో జీవిస్తున్న చెంచు గిరిజనులకు అభివృద్ధి అందని ద్రాక్షలా ఉంది. నేటికీ ఉండేందుకు గృహాలు లేక రోడ్ల మీదే జీవనం గడుపుతున్నారు. గిరిపుత్రులు కొన్ని సంవత్సరాల క్రితం నుండి అడవికి వెళ్ళి బంక, తేనె కొన్ని రకాల అడవి పండ్లను తెచ్చి అమ్ముకుంటూ జీవనం సాగించేవారు. ప్రస్తుతం అటవీశాఖ అధికారులు, సిబ్బంది గిరిజనులను అడవిలోనికి వెళ్లకుండా అడ్డుకోవడంతో వారి జీవనం ప్రశ్నార్థకం గా మారింది. ఈ నేపథ్యంలో నేడు ఆదివాసుల దినత్సోవాన్ని నంద్యాల జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. అయితే వారి అభివృద్ధిని మాత్రం పట్టించుకోవడం లేదు. కొత్తపల్లి మండలంలో 10 చెంచుగూడేలు ఉన్నాయి. వాటిలో 1,621 మంది జీవిస్తున్నారు. మండలంలోని పలు చెంచుగూడెంలలో ఉన్న చెంచు గిరిజనులకు ఆధార్ కార్డులు లేక, ఉన్న వారికి వేలి గుర్తులు పడక చాలామంది నేటికీ ప్రభుత్వ పథకాలకు దూరమవుతున్నారు. ప్రభుత్వం నుంచి నెల నెలా అందాల్సిన రేషన్ సరుకులు కూడా సరిగ్గా రాక అర్ధాకలితో జీవిస్తున్నారు. చెంచుగూడెంలలో ఉన్న చెంచుల అభివృద్ధి కోసం ప్రభుత్వాలు ప్రత్యేకంగా ఐటిడిఎ ఏర్పాటు చేసి కొంతమంది అధికారులను కూడా ఏర్పాటు చేసింది. అయితే అధికారులు చెంచుల కోసం నామమాత్రంగానే పని చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తునాయి. కొన్ని చెంచుగూడెంలకు మాత్రం అధికారులు కన్నెత్తి చూసిన పాపాన లేదు. ప్రత్యేక చెంచు గూడెంలు ఏర్పాటు చేసి చెంచులకు అన్ని సౌకర్యాలు కల్పించి అభివృద్ధి పథంలో నడుపుతామని పాలకులు ప్రకటనలు చేస్తున్నారు తప్ప ఆచరణలో మాత్రం శూన్యం. ప్రతి సంవత్సరం ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసుల దినోత్సవం ఘనంగా పలు శాఖల అధికారులు కలిసి గూడెంలలో ఉన్న చెంచులందరినీ పోగు చేసి జరుపుతున్నారు. కానీ నేటికీ చెంచుల అభివృద్ధి శూన్యమే. మండలంలోని కొన్ని గూడెంలకు మాత్రం ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు లేవు. ఉపాధి పనులు కల్పించడం లేదు. వ్యవసాయ పనులకు తవెళ్తేనే పూట గడిచే పరిస్థితి ఉంది. పనికి పోకపోతే పస్తులు ఉండాల్సిన దుస్థితి నెలకొంది. అటవీ హక్కుల చట్టం కింద చెంచులకు ప్రభుత్వాలు భూములు ఇచ్చారు. అయితే ఆ భూములు దళారుల చేతుల్లో ఉండిపోయిన పరిస్థితి ఉంది. ఉన్న భూములు కూడా సాగు చేసుకుని అభివృద్ధి చెందుతున్న తరుణంలో ఫారెస్ట్ అధికారుల ఆంక్షలతో భూముల్లో పంటలు కూడా వేయలేని పరిస్థితి నెలకొంది. ప్రతి సంవత్సరం జరుగుతున్న ప్రపంచ ఆదివాసుల దినోత్సవం సభలో ప్రజాప్రతినిధులు చెంచుల కోసం ప్రభుత్వ పథకాలను అందించి అభివృద్ధి పథంలో నడుపుతామని ప్రకటనలు చేస్తున్నారు తప్ప ఆచరణలో పట్టించుకునే నాధుడే కరువయ్యారు.

క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో

మోడీ నుండి దేశాన్ని రక్షించుకుందాం

- సిఐటియు, ఐఎఫ్‌టియు, రైతు సంఘం నేతలు
- నేడు కార్మిక, కర్షక ప్రదర్శన జయప్రదం కోరుతూ బైక్, ఆటో ర్యాలీలు

ప్రజాశక్తి - నంద్యాల

క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో మోడీ నుండి దేశాన్ని రక్షించుకుందామని సిఐటియు, ఐఎఫ్‌టియు, రైతు సంఘం నాయకులు ప్రజలను కోరారు. ప్రస్తుతం బిజెపి ప్రభుత్వంలో ప్రజలు, కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు, ఉద్యోగులు అందరూ ఇబ్బందులు పడుతున్నారని, కావున 'మోడీ నుండి దేశాన్ని రక్షించుకుందాం' పిలుపుతో నంద్యాల పట్టణంలో మంగళవారం సిఐటియు కార్యాలయం నుండి సాయిబాబా నగర్, తాలూకా ఆఫీస్, శ్రీనివాస సెంటర్, సంజీవనగర్ గేట్, ఆర్టీసీ బస్టాండ్ ,బంగారు అంగళ్ళ మీదుగా గాంధీచౌక్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు తోటమద్దులు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు, ఐఎఫ్‌టియు జిల్లా కోశాధికారి చౌడప్ప, రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఏ రాజశేఖర్‌లు మాట్లాడారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికులకు ఉన్న 44 చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా కుదింపు చేసి పెట్టుబడుదారులకు, కార్పొరేట్ సంస్థలకు నయా బానిసలుగా చేస్తుందని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేసి ఉద్యోగులకు ఉద్యోగ భద్రత లేకుండా చేస్తుందని తెలిపారు. రైతులకు మూడు చట్టాలను తీసుకువచ్చి వెనక్కి తీసుకునే సందర్భంలో ఇచ్చిన హామీలను నేటి వరకు నెరవేర్చలేదన్నారు. వ్యవసాయ కార్మికులకు 200 రోజులు పని కల్పించి 600 రూపాయలు రోజువారి వేతనం ఇవ్వాలని, పట్టణంలో ఉపాధి హామీ పనిని చేపట్టాలని, ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని, నిరుద్యోగాన్ని నిర్మూలించాలని కోరారు. దేశంలో మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టకుండా, మరిన్ని విద్వేషాలను రెచ్చగొడుతుండడం దారుణమన్నారు. మోడీ నుండి దేశాన్ని కాపాడుకోవాలంటే **(మిగతా 6వ పేజీలో..)**

శ్రీశైలంలో పెరుగుతున్న నీటిమట్టం

ప్రజాశక్తి - శ్రీశైలం ప్రాజెక్టు

కృష్ణా పరివాహక ప్రాంతాల నుండి నీటి ప్రవాహం కొనసాగుతుండడంతో శ్రీశైలం జలాశ నీటిమట్టం క్రమంగా పెరుగుతూ 863.30 అడుగులకు చేరింది. మంగళవారం సాయంత్రం 6 సమయానికి ఎగువ జూరాల నుండి 57,114 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుంది. అలాగే రెండు రాష్ట్రాల్లో ఉన్న జల విద్యుత్ కేంద్రాలలో విద్యుత్ ఉత్పత్తిని అవసరం మేరకు వినియోగిస్తున్నారు. తెలంగాణ పరిధిలోని ఎడమ గట్టు భూగర్భ జల విద్యుత్తు కేంద్రంలో గడచిన 24 గంటలలో 13 51 క్యూసెక్కుల నీటితో 6.873 మిలియన్ యూనిట్ ఉత్పత్తి, కుడిగట్టు జల విద్యుత్తు కేంద్రంలో 565 క్యూసెక్కుల నీటితో 0.308 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి ద్వారా దిగువ నాగార్జున సాగర్‌కు 1916 క్యూసెక్కుల నీరు విడుదల అవుతున్నాయి.



మాట్లాడుతున్న అంగన్‌వాడీ యూనియన్ నాయకురాలు ఎం.నిర్మల

విఆర్ఎలను రెగ్యులర్ చేయాలి

- విఆర్‌ఒలుగా ప్రమోషన్లు ఇవ్వాలి : సిఐటియు - రెండోరోజు నిరాహార దీక్ష

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

విఆర్ఎలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, విఆర్వోలుగా ప్రమోషన్లు ఇవ్వాలని ఎపి గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో బాగంగా కలెక్టరేట్ ముందు చేపట్టిన నిరాహార దీక్ష మంగళవారం రెండో రోజు కొనసాగింది. దీక్షలకు విఆర్ఏల సంఘం జిల్లా అధ్యక్షులు నాగేష్, భూపాల్ అధ్యక్ష వహించారు. ఈ దీక్షలను ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎం.నిర్మలమ్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ.నాగరాజు, జిల్లా కార్యదర్శి వి.బాల వెంకట్, ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శ ఎం.నిర్మలమ్మ మాట్లాడారు. విఆర్ఏలకు పే స్కేల్ అమలు చేయాలన్నారు. నామినీలుగా పని చేస్తున్న వారందరినీ విఆర్‌ఒలుగా నియమించాలని, అర్హత కలిగిన వారికి ప్రమోషన్లు ఇవ్వాలని, అధికారుల, రాజకీయ వేధింపులు ఆపాలని, అక్రమ తొలగింపులు చేయరాదని డిమాండ్ చేశారు. విఆర్ఏల పోరాటానికి సిఐటియు సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ భవిష్యత్‌లో జరగబోయే ప్రత్యక్ష ఆందోళనకు ముందుండి పోరాటం నిర్వహిస్తామన్నారు. ఎపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.రాజశేఖర్, సహాయ కార్యదర్శి టి.రామచంద్రుడు దీక్షలకు మద్దతుగా పాల్గొని మాట్లాడారు. విఆర్ఏల న్యాయమైన డిమాండ్లు వెంటనే పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో తెపి గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం జిల్లా నాయకులు శ్రీనివాసులు, మహేష్, సలాం, అబ్దుల్, గఫూర్, భాష, మలీ, రమణ, విఆర్ఎలు పాల్గొన్నారు.

నేడు సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి - పాములపాడు

నేడు పాములపాడు మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ సరోజినీ వర్ధినియ అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో గోపికృష్ణ మంగళవారం తెలిపారు. ఈ సమావేశానికి ఎంపీటీసీలు, సర్పంచులు, ఆయా శాఖల మండల అధికారులు హాజరుకావాలని ఎంపీడీవో కోరారు. అధికారులు గడిచిన మూడు నెలల ప్రగతి నివేదికను తీసుకురావాలని సూచించారు.

శ్రీశైలం నీటి లభ్యతను బట్టి సాగుకు విడుదల

-మైనర్ ఇరిగేషన్ చెరువుల మరమ్మతులకు ప్రతిపాదనలు - ఉమ్మడి జిల్లా నీటి పారుదల సలహా మండలి సమావేశంలో మంత్రులు



మాట్లాడుతున్న మంత్రులు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

వర్షాలు ఆలస్యంగా రావడం, శ్రీశైలం జలాశయంలో అనుకున్నంత నీటి నిలువ లేకపోవడం, ప్రస్తుత నీటి లభ్యత వివరాలను ప్రభుత్వానికి నివేదించి అనుమతి మేరకు ఉమ్మడి జిల్లాలోని సాగునీటి కాలువలకు నీటిని విడుదల చేస్తామని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి , రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్‌బి. అంజాద్ బాషా, రాష్ట్ర ఆర్థిక శాఖా మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్, రాష్ట్ర కార్మిక శాఖా మంత్రి గుమ్మనూరు జయరాం అన్నారు. మంగళవారం నంద్యాల కలెక్టరేట్‌లోని వైఎస్ఆర్ సెంటినరీ హాలులో నంద్యాల జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజీర్ జిలాని సామూన్ అధ్యక్షతన ఉమ్మడి జిల్లా నీటి పారుదల సలహా మండలి సమావేశం నిర్వహించారు. మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ మాట్లాడుతూ కర్నూలు, నంద్యాల జిల్లాలలో ఖరీఫ్ 2023-24 సంవత్సరానికి శ్రీశైల జలాశయంలో నీటి లభ్యతను బట్టి ప్రభుత్వ అనుమతి మేరకు వివిధ సాగునీటి కాలువల ద్వారా పంటలకు నీటిని విడుదల చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. శ్రీశైల జలాశయంలో ప్రస్తుతమున్న 863 అడుగుల నుండి 854 అడుగుల వరకు ఉన్న నీటిని పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా డ్రా చేసుకునేందుకు సభ్యులు ప్రతిపాదించిన అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఆ మేరకు చర్యలు తీసుకుంటామని అన్నారు. కెసి కెనాల్, తెలుగు గంగ, ఎస్ఆర్‌బిసి కాలువలకు ఉన్న నీటి వనరులనును సమానంగా వదులుతూ తాగునీటితో పాటు సాగునీటి కూడా వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులను మంత్రి ఆదేశించారు. ప్రస్తుతం తుంగభద్ర దిగువ కాలువకు వదిలిన నీటిని నిరంతరాయంగా కొనసాగించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. వెలుగోడు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌లో 10 టిఎంసిల నీటి నిల్వ ఉన్నప్పుడు మాత్రమే సిద్దాపురం లిఫ్ట్ ఇరిగేషన్ కు నీటిని వదిలేలా చర్యలు తీసుకోవాలన్నారు. శివ భాష్యం సాగర్ ప్రాజెక్టు కింద ఆయకట్టుకు తక్షణమే నీటిని విడుదల చేయాలని మంత్రులు ఆదేశించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజిర్ జిలానీ సమూన్ మాట్లాడుతూ జిల్లాలోని మరమ్మతులకు గురైన చెరువులన్నింటినీ గుర్తించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మైనర్ ఇరిగేషన్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. కుందూ నదిలో కలుస్తున్న వ్యర్థాలు, రసాయనాల నివారణకు ఉన్నతాధికారులతో ఏర్పాటు చేసిన కమిటీ నివేదికను ప్రభుత్వానికి నివేదించామని కలెక్టర్ తెలిపారు. నంద్యాల ఎంపి పోచా బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ కుందూనదికి నీటిని విడుదల చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి మాట్లాడుతూ ఎస్ఆర్‌బిసి కాల్వలకు నీరు వదిలితే కనీసం పంట పొలాలకు ఉపయోగపడుతుందన్నారు. మద్దిలేరు వాగుపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ సాగునీటి కాలువలకు బండ్ మరమ్మతులు చేయకపోవడం వల్ల గత నాలుగు సంవత్సరాల నుండి 9 టిఎంసి ల నీటిని వృథా చేసుకుంటున్నామని, ఇప్పటికైనా మరమ్మతులు చేయడానికి కావలసిన ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపి త్వరితగతిన పూర్తి చేసేందుకు నిధులు మంజూరు చేయాలని ఆర్థిక మంత్రిని కోరారు. నందికొట్కూరు ఎమ్మెల్యే ఆర్థర్ మాట్లాడుతూ శివపురం చెరువుకు మరమ్మతులు చేసిన బిల్లులు ఇప్పటికీ చెల్లించలేదని, గోరుకల్లు రిజర్వాయర్‌కు సంబంధించిన ఎటువంటి బిల్లులు కూడా ఇప్పటి వరకు చెల్లించలేదని తనకు ఫిర్యాదులు వస్తున్నట్లు మంత్రి దృష్టికి తెచ్చారు. ఈ సమావేశంలో అన్ని ప్రాజెక్టుల ఎస్ఇలు, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, కర్నూలు జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన, ఎమ్మెల్సీ ఇషాక్ బాషా, టీచర్స్ ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి, బిజేంద్ర నాథ్ రెడ్డి, జిల్లా వ్యవసాయ మండలి చైర్మన్‌లు వంగాల భరత్ కుమార్‌రెడ్డి, బి.మహేశ్వర రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ మాబున్నిసా, ఎపి ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గిరిజ, మార్క్‌ఫెడ్ చైర్మన్ పిపి. నాగిరెడ్డి, డిఆర్ఒ పుల్లయ్య, జల వనరుల శాఖ ఎస్ఇలు రెడ్డి శేఖర్ రెడ్డి, వెంకట రమణ, ప్రాజెక్టుల ఇంజనీర్లు, అధికారులు పాల్గొన్నారు.

శ్రీశైలం నీటి ముంపు బాధిత రైతుల ఆందోళన

పోలీసులకు రైతులకు వాగ్వివాదం

కర్నూలు, నంద్యాల జిల్లాల నీటి పారుదల సలహా మండలి సమావేశంలో రైతులు అధికారుల మధ్య వాగ్వాదం జరిగింది. శ్రీశైలం నీటి ముంపు బాధిత రైతులు తమ గోడు చెప్పుకోవడానికి నీటి పారుదల సలహా మండలి సమావేశం వద్దకు వచ్చారు. సమావేశానికి అనుమతి లేదని అధికారులు చెప్పడంతో రైతులు అధికారుల మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది. పోలీసుల సహాయంతో రైతులను సమావేశం నుండి నీటి పారుదల అధికారులు.. బయటకు పంపించారు. అగ్రహించిన రైతులు తాముభిక్షగాళ్లం కాదని, అడుక్కోవడానికి రాలేదని సమస్యలు చెబుతామని రైతులు పోలీసులతో వాదనకు దిగారు. దీంతో అక్కడే ఉన్న డిఎస్‌పి మహేశ్వర్ రెడ్డి రైతుల వద్దకు వచ్చి సర్ది చెప్పే ప్రయత్నం చేసినా వినలేదు. నందికొట్కూరు ఎమ్మెల్యే ఆర్థర్ బయటకు వచ్చి రైతులతో మాట్లాడారు. శ్రీశైలం నీటి ముంపు బాధితుల ఫైల్ ప్రిన్సిపాల్ సెక్రటరీ కోన శశిధర్ వద్ద ఉందని అనేక మార్లు చెప్పామని , మళ్లీ ప్రిన్సిపాల్ సెక్రటరీ వద్దకు వెళ్లి సీఎంకు ఫైల్ పంపాలని కోరుతానని సర్ది చెప్పారు. ఐఎబి సమావేశానికి వచ్చిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషాకు రైతుల సమస్యను వివరించారు.



మంత్రి గుమ్మనూరు జయరాంకు స్వాగతం పలుకుతున్న నాయకులు

వాల్మీకుల అభివృద్ధికి కృషి : మంత్రి

ప్రజాశక్తి - మహానంది : వాల్మీకుల అభివృద్ధికి జగనన్న ప్రభుత్వం ఎంతో కృషి చేసిందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం అన్నారు. మంగళ వారం మండలంలోని గాజులపల్లి గ్రామంలో ఎంవిఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు బోయ పులికొండ, రాష్ట్ర కార్యదర్శి జయరాముడు వారి ఆహ్వానం మేరకు మంత్రి తేనేటి విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం బిసిలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తూ శాసన సభలో, శాసన మండలిలో అధిక స్థానాలు కేటాయించారన్నారు. వైసిపి నాయకులు కొండా మధుసూదన్ రెడ్డి, మాజీ ఎంపిటిసి వెంకటరమణ, బోయ సంఘం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికీ లబ్ధి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - వెలుగోడు : రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి రూ. 3 లక్షల నుండి 12 లక్షల వరకు ప్రభుత్వం ద్వారా వివిధ పథకాల నుంచి లబ్ధి చేకూరిందని ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని అబ్దుల్లాపురం గ్రామంలో గడప గడప గడప కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లో ప్రభుత్వ పథకాలు అందని ఒక్క శాతం వారికి కూడా అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో శిల్పా భువనేశ్వర రెడ్డి, దేశం తిరుపం రెడ్డి, అంబాల ప్రభాకర్ రెడ్డి, వంగాల నాగేశ్వర రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ వంగాల వెంకటరామిరెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



సంక్షేమ పథకాల బుక్‌లెట్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే శిల్పా

అక్రమ అరెస్టులతో పోరాటాలను ఆపలేరు : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి. - శ్రీశైలం ప్రాజెక్ట్

అక్రమ అరెస్టులతో పోరాటాలను ఆపలేరని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు డక్కా కుమార్ అన్నారు. విద్యార్థుల అక్రమ అరెస్టులను నిరసిస్తూ మంగళవారం శ్రీశైల మండలం సున్నిపెంటలో అంబేద్కర్ విగ్రహం నుంచి బస్టాండ్ వరకు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అక్రమంగా అరెస్ట్ చేసిన విద్యార్థులకు క్షమాపణ చెప్పి ఉచితంగా పుస్తకాలు అందించేంతవరకు పోరాటం ఆగదని హెచ్చరించారు. వెంటనే ఇంటర్మీడియట్ విద్యకు ప్రత్యేక నిధులు కేటాయించి ఉచితంగా పాఠ్యపుస్తకాలు అందజేయాలన్నారు. జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను భర్తీ చేయాలని కోరారు. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు హరివర్ధన్, శ్రీశైలం మండల నాయకులు జి.దేవరాజు, డి. ప్రకాష్, పి.సన్నీ, వి.శేఖర్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షులు డక్కా కుమార్

పారుమంచాల ఇసుక వాగుపై వంతెన నిర్మాణం

- భూమి పూజ చేసిన ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్

ప్రజాశక్తి - నందికొట్కూరు

పారుమంచాల గ్రామంలో ఇసుక వాగుపై రూ.5 కోట్లతో హై లెవల్ వంతెన నిర్మాణానికి రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, నందికొట్కూరు ఎమ్మెల్యే తొగురు ఆర్థర్ చేతుల మీదుగా మంగళవారం భూమి పూజ చేశారు. చిన్నపాటి వర్షానికి చుట్టుపక్కల 10 గ్రామాలకు రాకపోకలు స్తంభించిపోయే సమస్యకు పరిష్కారంగా మంత్రి హైలెవల్ వంతెనకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎండిఆర్ ప్లాన్ నిధుల ద్వారా కెజి రోడ్డు నుండి పారుమంచాల రహదారి వరకు ఈ బ్రిడ్జి ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్ నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, టీటీడీ ఈవో ధర్మారెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, ఎపి స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రి బుగ్గన

మత్తు పదార్థాలను అరికట్టాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి - పాణ్యం

పాణ్యం మండలంలో విద్యార్థులు, యువత భవిష్యత్తును కాలరాస్తున్న గంజాయి, గుట్కా, మత్తు పదార్థాలను అరికట్టాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి బత్తిని ప్రతాప్, వనం వెంకటాద్రిలు పాణ్యం ఎస్ఐ అశోక్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాణ్యం మండలంలో గంజాయి గుట్కా తంబాకు, మత్తుకు విద్యార్థులు, యువత బానిసలుగా మారుతున్నారని తెలిపారు. దాదాపుగా 75 శాం యువకులకు మత్తుపదార్థాలు చేరువవుతున్నాయని, వాటిని అరికట్టాలన్నారు. మత్తు పదార్థాలు సేవిస్తున్న యువకులను పట్టుకొని వారికి మత్తు పదార్థాలు ఎలా అందుతున్నాయో సేకరించి కట్టడి చేయాలని కోరారు. విద్యార్థులకు కళాశాలలో పాఠశాలల అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు కార్యకర్తలు శ్రీకాంత్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



ఎస్ఐకి వినతి పత్రం అందిస్తున్న నాయకులు

జీవ ఎరువులపై అవగాహన

ప్రజాశక్తి - మిడుతూరు : మండలంలోని మాసపేట, కడుమూరు గ్రామాల రైతులకు జీవన ఎరువులు, జీవ సంబంధ పురుగు మందులపై మంగళవారం శిక్షణ, అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్త డాక్టర్ రామకృష్ణారావు మాట్లాడుతూ రైతులు పంటల సాగులో తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యలపై వివరించారు.

కన్వీనర్ కోటా సీట్ల తగ్గింపును విరమించుకోవాలి : పిడిఎస్‌యు

ప్రజాశక్తి - నంద్యాల

వైద్య విద్యను వ్యాపారం చేయడం తగదని, ప్రభుత్వ వైద్య కళాశాలల్లో కన్వీనర్ కోటా సీట్ల తగ్గింపును రాష్ట్ర ప్రభుత్వం విరమించుకోవాలని పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ. రాంబాబు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక పద్మావతి నగర్ సెంటర్‌లో పిడిఎస్‌యు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశంగా తీసుకొచ్చిన జీవోలు 107, 108లు తక్షణమే ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు శివ, కిరణ్, సతీష్, సందీప్, విద్యార్థులు పాల్గొన్నారు.

డోన్ : జీవో నెంబర్ 107,108 లను తక్షణమే ఉపసంహరించుకోవాలని పిడిఎస్‌యు నంద్యాల జిల్లా అధ్యక్షులు కే.పవన్ డిమాండ్ చేశారు. మంగళవారం డోన్ పట్టణంలోని పిడిఎస్‌యు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కె.పవన్ మాట్లాడుతూ వైద్య విద్యను పేదలకు అందని ద్రాక్షగా చేసే విధంగా జీవో నెంబర్ 107,108లు ఉన్నాయని, వెంటనే ఉపసంహరించుకోవాలని, లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.



మాట్లాడుతున్న నాయకులు



మాజీ మంత్రి అఖిలప్రియతో హైకోర్టు న్యాయవాది గోగిసెట్టి నరసింహారావు

గెలుపునకు సమిష్టి కృషి : అఖిలప్రియ

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపునకు అందరం సమిష్టిగా కృషి చేద్దామని మాజీ మంత్రి అఖిలప్రియ అన్నారు. మంగళవారం సిరివెళ్ల మండలం వీరారెడ్డి పల్లెకు చెందిన సీనియర్ హైకోర్టు న్యాయవాది గోగిశెట్టి నరసింహారావు మాజీ మంత్రి భూమా అఖిలప్రియను తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో జరిగే అరాచకాలు, అక్రమాలు, ప్రజలకు జరిగే అన్యాయం చూసి రాష్ట్రంలో ఎంతోమందిలో మార్పు వస్తుందన్నారు. టిడిపి నాయకత్వం వస్తేనే ప్రజల జీవితాలు బాగుపడతాయన్నారు. ప్రముఖ హైకోర్టు న్యాయవాది గోగిశెట్టి నరసింహారావు, తిరుపాలు, గురుమూర్తి, సుమన్ అందరూ కలిసి ఇక్కడికి రావడం ఎంతో శుభ పరిణామమన్నారు. స్వాగతం పలుకుతున్నామన్నారు. గోగిశెట్టి నరసింహారావు టిడిపి అధినేత చంద్రబాబు నాయుడిని, జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్‌ను కూడా కలిశారన్నారు. స్థానికంగాఅందరం కలిసి టిడిపి అధికారంలోకి వచ్చేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో భూమా జగత్ విఖ్యాత రెడ్డి, భార్గవ్ రామ్, సిరివెళ్ల టిడిపి మండల కన్వీనర్ శ్రీకాంత్ రెడ్డి, యామ గుర్రప్ప, ప్రముఖ న్యాయవాదులు రమణయ్య, శివప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్నేహితుల దినోత్సవం

ప్రజాశక్తి - డోన్ : డోన్ పట్టణంలోని ఇన్నర్ వీల్ క్లబ్ సభ్యురాలు పి.పద్మ స్వగృహంలో మంగళవారం స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇన్నర్ వీల్ క్లబ్ సభ్యులందరి సమక్షంలో వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షురాలు కె.షాలిని ప్రకాష్ మాట్లాడుతూ ఇన్నర్ వీల్ క్లబ్ సర్వీస్ ఒకటే కాకుండా స్నేహితులను కూడా పెంచుకోవడానికి చాలా ముఖ్యమైన సందర్భం అన్నారు. కష్టసుఖాలను స్నేహితులతో మాత్రమే పంచుకుంటామని తెలిపారు. స్నేహితులు ఎప్పుడు కలిసికట్టుగా ఉంటే దేనినైనా సాధించుకోవచ్చని పేర్కొన్నారు. అనంతరం సభ్యులందరూ కలిసి ఫ్రెండ్ షిప్ బ్యాండ్లను ఒకరికొకరు కట్టుకున్నారు. కార్యక్రమంలో ఇన్నర్ వీల్ క్లబ్ సభ్యులు రాజా సుజాత, అనంతలక్ష్మి, సూర్యకుమారి, మర్రిసరళ దేవి, ముడియాల శైలజ, అనురాధ, లీలావతి, మద్దమ్మ, విజయలక్ష్మి, స్వర్ణ, కె.పద్మ, సరోజ, శకుంతల, కృష్ణవేణమ్మ, శారద తదితరులు పాల్గొన్నారు.



ఫ్రెండ్ షిప్ డే వేడుకలలో పాల్గొన్న ఇన్నర్ వీల్ క్లబ్ సభ్యులు

వార్డు మెంబర్ స్థానాలకు నామినేషన్లు దాఖలు

ప్రజాశక్తి - చాగలమర్రి

మండలంలోని బ్రాహ్మణపల్లె గ్రామంలో 5వ వార్డు మెంబరు పోటీకి గ్రామానికి చెందిన శ్రీనివాసులురెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి అసురాధకు నామినేషన్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి మాట్లాడుతూ మండలంలోని బ్రాహ్మణపల్లెలో ఖాళీ ఏర్పడిన 5వార్డు స్థానానికి, రాంపల్లెలో 3వ వార్డుకు ఎన్నికలు జరుగుతున్నాయన్నారు. అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి స్వర్ణకుమార్, వైసిపి నాయకులు ఈడుల బ్రహ్మానంద రెడ్డి, పాల్గొన్నారు. **పాణ్యం :** మండలంలో కొలురు గ్రామంలో 5వ వార్డుకు టిడిపి తరుపున సౌదం జ్యోతి మంగళవారం నామినేషన్ దాఖలు చేశారు. ఆర్ఒకు నామినేషన్ పత్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు భాస్కర్‌రెడ్డి, దేవదత్తు పాల్గొన్నారు. **బనగానపల్లె :** మండలంలోని వార్డు మెంబర్ల స్థానాలకు రెండు నామినేషన్లు దాఖలు అయినట్లు ఎంపిడిఓ శివరామయ్య తెలిపారు. మంగళవారం మండలంలోని అప్పలాపురం గ్రామ పంచాయతీ పరిధిలోని పదో వార్డుకు గాలి సుబ్బలక్ష్మమ్మ నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎంఈఓ స్వరూపకు అందజేశారు. రామకృష్ణాపురం గ్రామపంచాయతీ పరిధిలోని రెండవ వార్డుకు బొంతా శేఖర్ నామినేషన్ వేసినట్లు ఎంపిడిఓ తెలిపారు. మండలంలోని రెండు గ్రామ పంచాయతీలో ఒకటో వార్డుకు, అప్పలాపురంలో పదో వార్డుకు, రామ కృష్ణాపురంలో రెండో వార్డు ఖాళీగా ఉన్నాయని, వీటికి నామినేషన్ లో ప్రక్రియ ప్రారంభమైనట్లు ఎంపిడిఓ తెలిపారు.

వైసిపి ప్రభుత్వంలో రైతులకు కష్టాలు

- కమీషన్లు, పర్సంటేజీలే ఎమ్మెల్యేకు ముఖ్యం
- సాగునీరు విడుదల చేయకుంటే కలెక్టరేట్‌ను ముట్టడిస్తాం
- మాజీ మంత్రి భూమా అఖిలప్రియ

ప్రజాశక్తి - రుద్రవరం

వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో ఏ జిల్లా చూసినా రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అధికార ఎమ్మెల్యేలు, మంత్రులు, ముఖ్యమంత్రి పట్టించుకోకపోవడం దురదృష్టకరమని మాజీ మంత్రి భూమా అఖిలప్రియ విమర్శించారు. రుద్రవరం మండల పరిధిలోని తెలుగు గంగ ప్రధాన కాలువ, 16 బ్లాక్ ఛానల్ నుండి 21వ బ్లాక్ ఛానల్ వరకు మంగళవారం ఆమె పరిశీలించారు. అనంతరం గుట్టకొండ నరసింహ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. కాలువను పరిశీలిస్తూ సమస్యలపై రైతులను అడిగి తెలుసుకున్నారు. రైతుల సమస్యలను పరిష్కరించేందుకు రైతులతో పాటు తమ పార్టీ సీనియర్ నాయకుల సలహాలు తీసుకున్నామని చెప్పారు. అధికారంలో ఉన్న ఎమ్మెల్యే, వైసీపీ నాయకులు కమీషన్లు, పర్సంటేజీలకు కక్కుర్తి పడుతూ రైతాంగాన్ని గాలికి వదిలేస్తున్నారని మండిపడ్డారు. విచిత్రంగా రాష్ట్రంలో వర్షాలు పడుతూ భూగర్భజలాలు పెరుగుతున్నాయని, ఆళ్లగడ్డ పరిధిలో మాత్రం అంతంత మాత్రమే వర్షాలు పడటంతో భూగర్భ జలాలు అడుగంటిపోతున్నాయని తెలిపారు. తెలుగు గంగ, కెసి కెనాల్ ఆధారంగా పంటలు సాగు చేసే రైతులు సాగునీరు లేక తీవ్రంగా నష్టపోతున్నారని చెప్పారు. అధికారులు, ఎమ్మెల్యే సాగునీరు విడుదల చేయడంలో నిర్లక్ష్యం ఎందుకు చేస్తున్నారో వారి విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. గంగ పనులు చేపట్టేందుకు దాదాపు 18 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించామని ఎమ్మెల్యే గొప్పలు చెప్పుకున్నారే కానీ ఆ నిధులు ఎక్కడ పెట్టారో, ఏం చేశారో ప్రజలకు తెలపాలన్నారు. ఆళ్లగడ్డ నియోజకవర్గంలో ఎమ్మెల్యే అటు రైతులు, ఇటు ప్రజల సమస్యలను పరిష్కరించడం లేదన్నారు. నియోజకవర్గ అభివృద్ధి పట్టించుకోవడంలేదని, మళ్లీ కొత్తగా సలహాదారు పదవి చేపట్టి ఆళ్లగడ్డను ఏం ఉద్ధరిస్తారని విమర్శించారు. రుద్రవరం సొంత మండలమని చెప్పుకుంటున్న ఎమ్మెల్యే సొంత ఊరు యర్రగుడిదిన్నె రైతులకు సాగునీరు అందించే బ్లాక్ ఛానల్ అధ్వానంగా ఉందని, మరమ్మతులు చేయించకుండా సాగునీరు ఎలా అందిస్తారని ప్రశ్నించారు. రెండు మూడు రోజుల్లో రైతులకు సాగునీరు విడుదల చేయకుంటే కలెక్టరేట్‌ను రైతులతో కలిసి భారీ ఎత్తున ముట్టడిస్తామని హెచ్చరించారు. రుద్రవరం మండలంలో ప్రధానంగా కోటకొండ, శ్రీరంగాపురం, డి కొట్టాల పలు గ్రామాల పరిధిలో పిల్ల కాలువలు ఏర్పాటు చేసి పంటలకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారని, ఇప్పటికైనా ఎమ్మెల్యే సలహాదారుడు, వైసిపి నాయకులు సమస్యలను పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు. త్వరలో ఎన్నికలు రాబోతున్నాయని, ప్రజలు వైసీపీని తరిమికొట్టడం ఖాయమన్నారు. అభివృద్ధి జరగాలంటే చంద్రబాబు నాయుడు మళ్ళీ సీఎం కావాలని కోరుకుంటున్నారని అన్నారు. కార్యక్రమంలో చింతకుంట్ల జాఫర్ రెడ్డి, బోయలకుంట్ల శ్రీకాంత్ రెడ్డి, శేఖర్ రెడ్డి, ఎర్రం ప్రతాపరెడ్డి, ఎల్వి రంగనాయకుల శెట్టి, రామసుబ్బారెడ్డి, నారాయణరెడ్డి, సిరివెళ్ల రామ, సత్యం రాజు, లక్ష్మీకాంత్ యాదవ్, బండారు బాలరాజు, కార్యకర్తలు పాల్గొన్నారు.



దెబ్బతిన్న కాల్వలను పరిశీలిస్తున్న భూమా అఖిల ప్రియ



మహిళలకు కరపత్రాలను అందిస్తున్న ధర్మవరం సుబ్బారెడ్డి

వైసిపి అరాచక శక్తులను తరిమికొట్టండి : టిడిపి

ప్రజాశక్తి-డోన్

వైసిపి ప్రభుత్వం సాగిస్తున్న అరాచక శక్తులను ప్రజలు తరిమి కొట్టాలని టిడిపి డోన్ ఇన్ ఛార్జ్ ధర్మవరం సుబ్బారెడ్డి అన్నారు. మంగళవారం చనుగొండ్ల గ్రామంలో టిడిపి ఆధ్వర్యంలో భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మవరం సుబ్బారెడ్డి మాట్లాడుతూ వైసిపి పాలనలో సామాన్యులకు ఏమి కొనలేని తినలేని పరిస్థితి ఉందన్నారు. మహిళల ఆర్థికంగా ఎదిగేందుకు చంద్రబాబు మహాశక్తి పథకాన్ని మహిళల కోసం ప్రకటించారన్నారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర తెలుగుదేశంపార్టీ కార్యదర్శి వలసల రామకృష్ణ, డోన్ మండలం టిడిపి అధ్యక్షులు సలీంద్ర శ్రీనివాసులుయాదవ్,టిడిపి సీనియర్ నాయకులు వెంకటనారాయణ గౌడ్,నంద్యాల జిల్లా టిడిపి ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు రాముడు,క్లస్టర్ ఇంచార్జ్ గోవిందు, తదితరులు పాల్గొన్నారు.

స్వయం ఉపాధిపై దృష్టి సారించాలి

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

యువత స్వయం ఉపాధి వైపు దృష్టి సారించాలని పలువురు ప్రముఖులు సూచించారు. మంగళవారం ఆళ్లగడ్డ పట్టణ శివార్లలోని భూమా శోభా ఘాట్ వద్ద పిఒపి బిహెచ్ బి ఎంటర్ ప్రైజెస్‌ను ఆళ్లగడ్డ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బరగొడ్ల హుస్సేన్ బాష ఏర్పాటు చేయగా మంగళవారం జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత ప్రభుత్వ ఉద్యోగాల కొరకు ప్రయత్నం చేస్తూనే అవకాశం ఉన్నంతలో స్వయం ఉపాధి పొందుతూ ఇతరులకు ఉపాధి కల్పించే దిశగా అడుగులు ముందుకు వేయాలన్నారు. పిఒపి ద్వారా సీలింగ్ పనులు చేస్తూ పలువురికి ఉపాధి కల్పిస్తున్న బరగొడ్ల హుస్సేన్ బాష అందరికీ ఆదర్శం అని కొనియాడారు. స్వయం ఉపాధి పొందుతున్న వారిని మార్గదర్శకంగా తీసుకొని ఎవరికి సంబంధించిన రంగంలో వారు రాణించి ఇతరులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త టీఎంసీ వేణుగోపాల్, ప్రముఖ వైద్యులు డాక్టర్ రాంగోపాల్ రెడ్డి, ప్రజ్ఞ విద్యాసంస్థల అధినేత నరసింహారెడ్డి, వీఆర్వో రాజగోపాల్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి చాంద్ బాషా, గంధం మల్లేశ్వర్ రెడ్డి, సంజీవ, కాంట్రాక్టర్ జిలాని, తదితరులు పాల్గొన్నారు.



శ్రావణమాసంలో ప్రత్యేక క్యూలైన్లు : ఇఒ

ప్రజాశక్తి - శ్రీశైలం

శ్రావణమాసంలో స్వామి అమ్మ వార్లని దర్శించుకునేందుకు భక్తులకు ప్రత్యేకంగా విడివిడిగా క్యూలైన్లను ఏర్పాటు చేయాలని దేవస్థానం కార్యనిర్వహణ అధికారి లవన్న ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. మంగళవారం ఆయా సెక్షన్ అధికారులతో కలిసి దర్శనం క్యూలైన్లను, ఆర్జితసేవ క్యూ లైన్లు, శీఘ్ర, అతి శీఘ్ర, ఉచిత క్యూలైన్లను, ఆలయం, పారిశుధ్య విభాగాలను, విరాళాల సేకరణ కేంద్రాన్ని ఇఒ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రావణమాసంలో భక్తుల రద్దీ పెరిగే అవకాశం ఉందన్నారు. స్వామివారి స్పర్శ దర్శనం క్యూలైన్లను, ఆర్జితసేవ క్యూలైన్లను విడివిడిగా ఏర్పాటు చేయాలన్నారు. శీఘ్ర, అతి శీఘ్ర క్యూలైన్‌లను భక్తులు గుర్తించేందుకు సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. క్యూ కాంప్లెక్స్‌లోనే 12 కంపార్ట్మెంట్లను ఉచిత క్యూలైన్‌కు ఉపయోగించాలన్నారు. శీఘ్ర దర్శనానికి ఆరు కంపార్ట్మెంట్లు వినియోగించాలన్నారు. పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలన్నారు. క్యూలైన్లలో ఉన్న మరుగుదొడ్లను ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తూ నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు. క్యూలైన్లలో ఫ్యాన్లు ఏర్పాటు చేయాలన్నారు. మరుగుదొడ్లలో విద్యుత్ దీపాలు నిరంతరం వెలిగే విధంగా ఏర్పాటు చేయాలన్నారు. క్యూ లైన్‌లోని భక్తులకు మంచినీరు, బిస్కెట్లు, అల్పాహారం అందిస్తూ ఉండాలన్నారు. క్యూ కాంప్లెక్స్‌లో మరో నాలుగు మరుగుదొడ్లను నిర్మించాలని ఇంజనీరింగ్ విభాగాన్ని ఆదేశించారు. అనంతరం డొనేషన్ కౌంటర్లను పరిశీలించారు. దేవస్థానం పథకాల గురించి నిరంతరం భక్తులకు తెలియజేస్తూ ఉండాలన్నారు. శ్రావణమాసంలో ఈ నెల 12వ తేదీ నుండి సెప్టెంబర్ 15వ తేదీ వరకు ముఖ్యమైన, సెలవు, పర్వదినాల్లో గర్భాలయ, సామూహిక అభిషేకాలు నిలుపుదల చేసినట్లు తెలిపారు. అభిషేకలు నిలుపుదల చేసిన నిర్ధారిత రోజులలో 500 రూపాయల స్పర్శ దర్శనం టికెట్లను అందుబాటులో ఆన్లైన్లో ఉంచామన్నారు. నాలుగు విడతలుగా దర్శనానికి అవకాశం కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామకృష్ణ, సహాయ కార్యనిర్వహణ అధికారి మోహన్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఇఒ లవన్న

మరమ్మతుల కోసం రోడ్డు తవ్వారు.. వదిలేశారు..

- ఇబ్బందుల్లో సంజామల, ముదిగేడు ప్రజలు, వాహనదారులు

ప్రజాశక్తి - సంజామల

మండల కేంద్రమైన సంజామల నుంచి ముదిగేడు వరకు సుమారు 5 కిలోమీటర్లు రోడ్డు మరమ్మతుల కోసం తవ్వి అలాగే వదిలేశారు. సుమారు 7 నెలలవుతున్నా రోడ్డుకు మరమ్మతులు చేయకపోవడంతో ప్రయాణికులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే మరమ్మత్తులు చేసి ఇబ్బందులు తొలగించాలని సంజామల, ముదిగేడు గ్రామాల ప్రజలతో పాటు వాహనచోదకులు కోరుతున్నారు. రాత్రివేళ ప్రయాణం చేయాలంటే గుంతలు ఉండడంతో కొత్తవారికి చాలా ఇబ్బందిగా ఉందని, కిందపడి గాయాలైన సంఘటనలు ఉన్నాయని స్థానికులు రామయ్య, శివయ్య, వెంకటరెడ్డి తదితరులు తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు మరమ్మతులను చేసి ఇక్కట్లు తొలగించాలని కోరుతున్నారు.

ఎమ్మెల్సీని కలిసిన రెడ్‌క్రాస్ చైర్మన్

ప్రజాశక్తి - నంద్యాల రూరల్ : నెల్లూరు రెడ్ క్రాస్ చైర్మన్‌గా ఉంటూ ఎమ్మెల్సీ ఎన్నికలలో విజయం సాధించిన పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డిని రెడ్ క్రాస్ నంద్యాల చైర్మన్ దస్తగిరి పర్ల మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. త్వరలో నంద్యాల జిల్లా రెడ్‌క్రాస్ కమిటీ ఆధ్వర్యంలో ఒక బృందం నెల్లూరులో రెడ్‌క్రాస్ కార్యక్రమాల్ని పర్యవేక్షించడానికి అనుమతి ఇవ్వాలని కోరారు. ఆయన సానుకూలంగా స్పందించి కమిటీ సభ్యులు ఎప్పుడైనా వచ్చి చూసి వెళ్ళవచ్చని అనుమతించారు. అనంతరం దస్తగిరి పర్లను చంద్రశేఖర్ రెడ్డి దుశ్శాలువాతో సత్కరించారు. అలాగే దూదేకుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నెల్లూరు షేక్ సలీం దస్తగిరిని కలిసి సత్కరించారు.

గుండెపోటుతో రైతు మృతి

ప్రజాశక్తి - చాగలమర్రి : మండలంలోని కొలుములపేట గ్రామానికి చెందిన రైతు బాలిరెడ్డి (55) మంగళవారం గుండెపోటుతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బిజెపి ఆళ్ళగడ్డ నియోజకవర్గ ఇన్‌చార్జ్ భూమా కిషోర్ రెడ్డి గ్రామానికి చేరుకొని బాలిరెడ్డి మృత దేహంపై పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కుటుంబీకులకు తమ ప్రగాడ సానుభూతి వ్యక్తం చేశారు. సంతాపం తెలిపిన వారిలో హరిచంద్రారెడ్డి, రామనాథరెడ్డి తదితరులు ఉన్నారు.

మణిపూర్ ఘటనపై శాంతి నిరసన

ప్రజాశక్తి - శ్రీశైలం ప్రాజెక్ట్

మణిపూర్‌లో జరిగిన సంఘటనపై మంగళవారం శ్రీశైలం మండల కేంద్రమైన సుండిపెంట గ్రామంలో పాస్టర్స్ ఇవాంజెలిస్ట్ చర్చి ఎల్డర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శాంతి యుతంగా నిరసన తెలిపారు. అంబేద్కర్ సెంటర్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలతో నివాళు లర్పించి అనంతరం తహశీల్దార్ రాజేంద్ర సింగ్‌కు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమానికి వివిధ రాజకీయ, ప్రజా, కార్మిక, దళిత, ముస్లిం, మైనార్టీ, హిందూ కుల సంఘాల నాయకులు స్వచ్ఛందంగా సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా సభ్యులు చిన్న మారెన్న, మండల డి.నాగరాజు, పాస్టర్స్ అసోసియేషన్ నాయకులు బి. దేవసాయం, దానియేలు, ప్రభుదాస్, ఐఎఫ్టియు ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వై.ఆశీర్వాదం, ఎఐటియూసి ప్రధాన కార్యదర్శి కె.నాగిరెడ్డి, టిడిపి నాయకులు జంకెరామ సుబ్బారెడ్డి, ముస్లిం మత పెద్దలు, మైనార్టీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు జావిద్, ఇస్మాయిల్, గఫార్, కాంగ్రెస్ పార్టీ ఏఎస్ ఇస్మాయిల్, మాల మహానాడు నాయకులు చందం గాలయ్య, బక్కన్న, ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి ప్రసాద్, నాయకులు డేనియల్, మల్లికార్జున, ఆటోమొబైల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు బెనహర్, వాల్మీకి బోయ సంఘం స్టేట్ జాయింట్ సెక్రెటరీ నల్లబోతుల మల్లికార్జున, సిపిఐ ఓబులయ్య, లక్ష్మయ్య తదిరులు పాల్గొన్నారు.



శాంతి నిరసన చేపడుతున్న

చంద్రబాబుతోనే భవిష్యత్తుకు గ్యారెంటీ

ప్రజాశక్తి - ఆత్మకూరు

చంద్రబాబు నాయుడు వల్లనే రాష్ట్రంలోని ప్రజలకు, భవిష్యత్తుకు గ్యారెంటీ ఉంటుందని టిడిపి మహిళా సంఘం నాయకురాలు గంగాదేవి అన్నారు. మంగళవారం ఎస్పీజీ పాలెం, మండలంలోని శ్రీపతిరావుపేట గ్రామాలలో జరిగిన మహిళల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఇటీవల జరిగిన మహానాడులో మహిళల కోసం మినీ మేనిఫెస్టోను నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారన్నారు. ప్రతి మహిళకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం, ప్రతి ఇంటికి సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా, ప్రతి మహిళకు నెలకు 1500 రూపాయలు చొప్పున ఆర్థిక సహాయం, చదువుకున్న ప్రతి మహిళకు సంవత్సరానికి 15 వేల రూపాయలు అందించడంతోపాటు మహిళలకు అన్ని విధాలుగా రక్షణ కల్పించే విధంగా మేనిఫెస్టో ప్రకటించారన్నారు. నేడు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రాన్ని అన్ని విధాలుగా దివాలా తీస్తుందని, ప్రజలు ఈ విషయాన్ని గమనించి వచ్చే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీకి పట్టం కట్టాలని కోరారు. కార్యక్రమంలో నాయకురాలు సరోజ, టిడిపి పట్టణ అధ్యక్ష కార్యదర్శులు జట్టి వేణుగోపాల్, అబ్దుల్లాపురం భాష తదితరులు పాల్గొన్నారు. **కొలిమిగుండ్ల :** టిడిపితోనే భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని కొలిమిగుండ్ల మండలం కల్వటాల గ్రామంలో జరిగింది. బనగానపల్లె మాజీ శాసనసభ్యులు బీసీ జనార్దన్ రెడ్డి సతీమణి బీసీ ఇందిరా రెడ్డికి నాయకులు కె.కృష్ణ రంగారెడ్డి, భాస్కర్ రెడ్డి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. రాబోయే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని కోరారు. మండల అధ్యక్షుడు ఎం రామేశ్వర్ రెడ్డి, కలవటాల కృష్ణ రంగారెడ్డి, కలటాల కామినేని భాస్కర్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, కోటపాడు శివరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నాయకురాలు గంగాదేవి

సర్పంచి భర్త మృతి

- నివాళులర్పించిన బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి, బైరెడ్డి శబరి

ప్రజాశక్తి - పగిడ్యాల

మండలంలోని నెహ్రూనగర్ గ్రామ పంచాయతీ సర్పంచి కూరాకుల రాజేశ్వరి భర్త కూరాకుల తిక్కస్వామి (47) బ్రెయిన్ స్ట్రోక్‌తో మంగళవారం తెల్లవారుజామున మృతి చెందాడు. కూరాకుల తిక్కస్వామికి ఆదివారం తెల్లవారుజామున బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో కర్నూల్‌లోని ప్రైవేట్ వైద్యశాలకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ కోలుకోలేక మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి, బిజెవైఎం రాష్ట్ర అధ్యక్షురాలు బైరెడ్డి శబరి నెహ్రూ నగర్ గ్రామానికి చేరుకొని తిక్కస్వామి మృతదేహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అలాగే మాజీ సింగిల్ విండో అధ్యక్షులు కట్టుబడి శ్రీనివాస నాయుడు నివాళు లర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.



నివాళులర్పిస్తున్న బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి

IN THE COURT OF SENIOR CIVIL JUDGE AT DHONE.
C.F.R. NO. 138/ 2023 IN
I.A.NO. 47/2023 IN A.S.NO:- /2023.

Kammari Madhusudhana Achari,
S/o Subbaiah Achari, Hindu,,
aged about 50 years, H.No.2-40, Cultivation,
R/o Nereducherla village, Peapully mandal,
Nandyal district.
...APPELLANT /D3.

V/s

1) T.Himabindu @ V. Himabindu, aged about 28 years, House wife, W/o T.Venugopal Reddy, Hindu, R/o D.No. 5-55, Main Road, Venkatapuram Village, H/o Yerraguntla Village, Sirevella mandal, Nandyal district.

2) Odisela Pedda Venkata Reddy, aged about 28 years, Business, H.No.2-28 S/o O.Konda Reddy, Hindu, Cultivation, R/o Neredu Cherla Village, H/O Peapully Mandal, Nandyal district.

3) Bommi Reddy Sowndarya,
H.No. 4-564-29-A-4, Aged about 25 years,
W/o B.Gopal Reddy, C/o Venkatasubbaiah,
Hindu, House wife, R/o of Sai Park,
S.No. 48, Near kalyani Steel Company,
Mundhawa Post, Pune -411036,
Cell No. 9008614154. ...RESPONDENTS.

1వ ప్రతివాదికి సమన్స్ ప్రకటన

పై నెంబర్ అప్పీలు సూట్‌లో వాది ప్రతివాదులు అయిన మీపైన కోర్టు నందు అప్పీలు దాఖలు చేసివున్నారు. ఇందులో 1వ ప్రతివాది అయిన మీకు సమన్లు ఇవ్వమని ఉత్తర్వులు ఇచ్చివున్నారు. కావున పై అప్పిలు సూట్ నందు మీకు ఏమైనా అక్షేపణలు ఉన్న యెడల 17-08-2023వ తేదిన ఉదయం 10.30 గంటలకు పై కోర్టు నందు మీరు గాని మీతరపు న్యాయవాది కానీ పై తెలిపిన కోర్టు నందు హాజరు కావలెయును. లేని యెడల మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేది : 17-08-2023

లక్ష్మిశెట్టి క్రిష్ణప్రసాద్
Advocate for Appellant/D3
DHONE, Nandyla Dist.
Cell : 9985247737

మహారాజ శ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు:: నంద్యాల
EA. NO: 524/2023 IN
EP. NO 115/2022 IN OS. NO 4/2016

యేల్లంపల్లి రామిరెడ్డి తండ్రి లేటు యేల్లంపల్లి గోపాల్ రెడ్డి, బలపనూరు గ్రామం,పాణ్యం మండలం, నంద్యాల జిల్లా. ...డి. హెచ్. ఆర్

V/s

యేల్లంపల్లి రామ మోహన్ రెడ్డి తండ్రి లేటు
యేల్లంపల్లి చిన్నపురెడ్డి, బలపనూరు గ్రామం,
పాణ్యం మండలం నంద్యాల జిల్లా. ...జె.డీ.ఆర్

జె.డి.ఆర్ కు నోటీస్ ఆర్డర్ 21 రూల్ 66 సీ. పి.సీ ప్రకటన

పై నెంబరు అర్జీ నందు డి. హెచ్.ఆర్ గారు డిక్రీ మొత్తాన్ని రాబట్టుకొనుటకు గాను జె.డి.ఆర్ అయిన నీ తాలూకు E.P షెడ్యూల్ దాఖలా ఆస్తిని జప్తు మరియు వేలం కోరి అమలు అర్జీ దాఖలు చేసి ఉన్నాడు. సదరు అర్జీలో జె.డి.ఆర్ అయిన నీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్నాయెడల పై కోర్టు వారి ఎదుట 31- 8- 2023వ తేదీ ఉదయం 10:30 గంటలకు హాజరై నీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేనంతట కోర్టు వారు నీ పరోక్షమందు పై అర్జీని తీర్మానం చేయుదురని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

కోర్టు వారు ఉత్తర్వుల మేరకు

వాయిదా తేదీ :: 31- 8-2023.

వై.మదనమోహన్ రెడ్డి,
డి. హెచ్. ఆర్ పరం అడ్వకేట్
నంద్యాల

మోడీ నుండి దేశాన్ని రక్షించుకుందాం

(5వ పేజీ తరువాయి..) తప్పకుండా బిజెపిని, మోడీని దేశం నుండి తరిమివేయాలని, క్విట్ ఇండియా ఉద్యమం స్ఫూర్తితో రైతులు, వ్యవసాయ కార్మికులు, కార్మికులు, మహిళలు, ఉద్యోగులు కలిసి నేడు జరిగే కార్మిక కర్షక ప్రదర్శనలో పాల్గొని కోరారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి వెన్న బాల వెంకట్, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మణ్, కే మహమ్మద్ గౌస్, రైతుసంఘం జిల్లా సహాయ కార్యదర్శి రామచంద్రుడు, ఐఎఫ్‌టియు జిల్లా కోశాధికారి చౌడప్ప, నాయకులు మహమ్మద్ రఫీ, మహమ్మద్, కార్యకర్తలు పాల్గొన్నారు. **నందికొట్కూరు టౌన్ :** ఈ నెల 9న బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వంపై వ్యతిరేకంగా మరో క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో 'మోడీ హటావో, భారత్ బచావో' నినాదంతో నిర్వహించబోతున్న కార్మిక కర్షక ప్రదర్శనలను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కె.భాస్కర్ రెడ్డి, వ్యకాసం జిల్లా అధ్యక్షులు ఎం.నాగేశ్వరావు కోరారు. కార్మిక కర్షక ప్రదర్శనను జయప్రదం చేయాలని కోరుతూ స్థానిక సిఐటియు కార్యాలయం నుండి పొట్టి శ్రీరాములు సెంటర్, పటేల్ సెంటర్ వరకు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిఐటియు పట్టణ కార్యదర్శి టి.గోపాలకృష్ణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోడీ హటావో, దేశ్‌కి బచావో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు. వ్యకాస జిల్లా సహాయ కార్యదర్శి పకీర్ సాహెబ్, రైతు సంఘం జిల్లా నాయకులు బెస్తరాజు, సిఐటియు రూరల్ అధ్యక్ష కార్యదర్శులు నాగన్న, ఆంజనేయులు, ప్రజా సంఘాల నాయకులు సీతారాముడు, పాండు, శ్రీనివాసులు, కార్మికులు పాల్గొన్నారు. **వెలుగోడు :** బిజెపి మతోన్మాదాన్ని వ్యతిరేకించాలని సిఐటియు ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు వి నాగమోహన్ అధ్యక్షతన స్థానిక సిఐటియు కార్యాలయం నుండి బైక్ ర్యాలీ పీఎస్ఆర్ సెంటర్, అంబేద్కర్ సెంటర్, మారెమ్మ దేవాలయం, భాష నగర్, రైస్ మిల్లులు, అరుగులు, హైస్కూలు, కరెంట్ ఆఫీస్ మీదుగా పిఎస్ఆర్ సెంటర్ వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా నాగ మోహన్ మాట్లాడుతూ నేడు కార్మిక, కర్షక ప్రదర్శనలను జయప్రదం చేయాలన్నారు. కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రామదాసు, సిఐటియు నాయకులు ఎర్ర భాష, నూరుల్లా, ఆంజనేయులు, మదర్ వలి, మహమ్మద్, సుధాకర్, నాగరాజు, పకీరయ్య, ఖాదర్ భాష తదితరులు పాల్గొన్నారు. **మిడుతూరు :** నేడు కార్మిక కర్షక ప్రదర్శనను జయప్రదం చేయాలని కోరుతూ సిఐటియు మండల సహాయ కార్యదర్శి బి వెంకట శివుడు, వ్యకాస మండల అధ్యక్షులు ఓబులేసు కోరారు. ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బైకు ర్యాలీ మిడుతూరు బస్టాండ్ నుండి బ్రహ్మంగారి గుడి వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిఐటియు మండల అధ్యక్షులు లింగస్వామి అధ్యక్షత వహించారు. ఆటో కార్మికులు, ప్రజా సంఘాల ప్రతినిధులు, రైతు సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు. **గడిడేముల :** ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బైక్, ఆటో ర్యాలీ గడివేముల బస్టాండ్ నుండి ఎస్బిఐ బ్యాంకు వరకు నిర్వహించారు. సిఐటియు మండల కార్యదర్శి రాంమద్దిలేటి, జిల్లా ఉపాధ్యక్షులు ఎల్ల సుబ్బయ్య, జిల్లా సహాయ కార్యదర్శి నాగమణి, వెంకట శివుడు మాట్లాడారు. ఆటో కార్మికులు, వివోఏ, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు. **బండి ఆత్మకూర్ :** స్థానిక బస్టాండ్ నుండి ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. సిఐటియు మండల కార్యదర్శి రత్నమయ్య, నాయకులు రాజు, వ్యకాసం నాయకులు రామచంద్రుడు, సుబ్బారాయుడు మాట్లాడారు. సిఐటియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





వెలుగోడులో ర్యాలీ చేపడుతున్న నాయకులు



గడివేములలో..

మహారాజ శ్రీ ప్రిన్సిపల్ జూనియర్ నంద్యాల జడ్జి కోర్టు : నంద్యాల
I.A.No. 148/2021
IN
O.S.NO. 721/2021

M. సుకుమార్. ...వాది/పిటిషనర్

వర్సెస్

కంబపు మాధవ చినపోయినందున అతని వారసులు,
K.చంద్రావతి మరియు ఇతరులు
D4 K.సౌజన్య, వయసు. 36.సం॥, తండ్రి. లేట్ K.మాదవ,
H.no.28-816.c1, N.G.O'S.కాలనీ, బ్రహ్మారెడ్డి టవరు దగ్గర,
నంద్యాల టౌన్, నంద్యాల జిల్లా.
...ప్రతివాది/రెస్పాండెంట్

4వ ప్రతివాదికి దావా నోటీసు

పై నెంబర్ దావాయందు వాది /పిటిషనర్ కు 4వ ప్రతివాది/ రెస్పాండెంట్ అయినా నీ నుండి బాకీ మొత్తం రాగొరి 4వ ప్రతివాది అయినా నీ పైన అటాచ్మెంట్ కోరి దావా దాఖలు చేసి ఉంటున్నరు. 4వ ప్రతివాది/ రెస్పాండెంట్ అయిన నీకు కోర్టు ద్వారా పోస్టు ద్వారా నోటీసులు పంపినా తీసుకొనందున పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, వకీలు ద్వారా గాని 28-08-2023 వ తేదీ ఉదయం10-30 గంటలకు హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకుకొన వలయును లేని ఎడల మీ పరోక్ష మందు తీర్మానించుదురని తెలియజేయడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

వాయిదా తేదీ: 28-08-2023

గొల్ల మద్దులేటి,
వాది/పిటిషనర్ పరము అడ్వకేట్,
నంద్యాల జిల్లా,
Cell : 9030330002.

మహారాజ శ్రీ ప్రిన్సిపల్ జూనియర్ నంద్యాల జడ్జి కోర్టు. నంద్యాల
O.S.NO. 721/2021

M.సుకుమార్. ...వాది

వర్సెస్

కంబపు మాధవ చినపోయినందున అతని వారసులు,
K.చంద్రావతి మరియు ఇతరులు
R4. K. సౌజన్య, వయసు. 36.సం॥, తండ్రి. లేట్
K.మాదవ,
H.no.28-816.c1, N.G.O'S.కాలనీ,
బ్రహ్మారెడ్డి టవరు దగ్గర, నంద్యాల టౌన్, నంద్యాల జిల్లా.
...ప్రతివాది

4వ ప్రతివాదికి దావా సమన్లు

పై నెంబర్ దావాయందు వాది కి 4వ ప్రతివాది అయినా నీ నుండి బాకీ మొత్తం రాగొరి 4వ ప్రతివాది అయినా నీ పైన దావా దాఖలు చేసి ఉంటున్నరు. 4వ ప్రతివాది అయిన నీకు కోర్టు ద్వారా పోస్టు ద్వారా నోటీసులు పంపినా తీసుకొనందున పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, వకీలు ద్వారా గాని 28-08-2023 వ తేదీ ఉదయం10-30 గంటలకు హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకుకొన వలయును లేని ఎడల మీ పరోక్ష మందు తీర్మానించుదురని తెలియజేయడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

వాయిదా తేదీ: 28-08-2023

గొల్ల మద్దులేటి,
వాది పరము అడ్వకేట్
నంద్యాల జిల్లా,
Cell : 9030330002.